మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

6 పేజీలు

మంగళవారం 5, నవంబరు 2024



శ్రీవారి దర్శనాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట

రెండు రోజుల్లో 1,72,565 మందికి శ్రీవారి దర్శనం

తిరుమల,నవంబరు 04,మనం న్యూస్:శ్రీవారి దర్శనాల్లో సామాన్య భక్తులకు వారాంతాల్లో టీటీడీ పెద్ద పీట వేస్తోంది. శని, ఆదివారాల్లో అత్యధిక మంది భక్తులు శ్రీవారిని దర్శించుకునేలా టీటీడీ చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో గత శని, ఆదివారాల్లో 1,72,565 మందికి టీటీడీ శ్రీవారి దర్శనం కల్పించింది. శనివారం 88,076 మంది, ఆదివారం 84,489 మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. నారాయణగిరి షెడ్ల వద్ద ఇటీవలే ఏర్పాటు చేసిన సర్వీస్ లైన్ తో భక్తులు క్యూలైన్ లో వేచి ఉండే సమయం తగ్గింది. డిప్యూటీ ఈవో లు హరీంద్రనాథ్, లోకనాథం, రాజేంద్ర లు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, ఔటర్ క్యూలైన్లు, నారాయణగిరి షెడ్ల ను నిరంతరం పర్యవేక్షిస్తూ టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకుల సహకారంతో భక్తులకు క్యూలైన్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. క్యూలైన్లలోని భక్తులకు అల్పాహారం, పాలు, తాగు నీటిని 24 గంటలు పంపిణీ చేశారు. భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేందుకు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు.



వేడుకగా లక్ష దీపోత్సవం

దీపోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

శ్రీకాళహస్తి, నవంబర్ 04,మనం న్యూస్. శ్రీ కాళస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నారద పుష్కరిణి కార్తీక మాసం సందర్భంగాసోమవారం లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఆలయ వేదపండితులు శాస్త్రోక్తంగా దిపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి,వారి సతీమణిరిషితా రెడ్డిలు పాల్గొని దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 5,దీపోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు.

వేడుకగా దీపోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

శ్రీ కాళస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నారద పుష్కరిణి కార్తీక మాసం సందర్భంగాసోమవారం లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఆలయ వేదపండితులు శాస్త్రోక్తంగా దిపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి,వారి సతీమణిరిషితా రెడ్డిలు పాల్గొని దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 181 అర్జీలు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో వచ్చిన అర్జీలను నిర్దేశిత సమయంలోగా అర్థవంతంగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, నవంబర్ 04,మనం ప్రతినిధి : ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను నిర్దేశించిన సమయం లోపు పరిష్కారం చూపాలని, అలసత్వం వహించరాదని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధికారులకు సూచించారు.

సోమవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి అర్జీలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవేందర్ రెడ్డి, పిడి డ్వామా శ్రీనివాస ప్రసాద్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి లు కూడా పాల్గొని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవన్యూ -119, సివిల్ సప్లై - 4, పోలీస్ శాఖ-13, పంచాయతీరాజ్ శాఖ - 10, హౌసింగ్- 2, టిడ్కో - 2, సర్వే శాఖ -12, స్కూల్ ఎడ్యుకేషన్ - 4, డ్వామా - 3, సెకండరీ హెల్త్ డిపార్ట్మెంట్ -1, సేర్ప్ -2, ట్రైబల్ వెల్ఫేర్ - విద్యుత్ శాఖ- 1, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -2, ఆర్టీసీ - 1, ఆర్ డబ్ల్యూ ఎస్ - 2, ఎండోమెంట్స్ -1 రిజిస్ట్రేషన్ శాఖ -1వెరసి మొత్తం 181 వినతులు రావడం జరిగిందని అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా నాణ్యతగా, అర్థవంతంగా పరిష్కరించాలని గ్రీవెన్స్ కు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

అర్జీలకు అర్థ వంతమైన సమాధానమిస్తూ పరిష్కారం

పరిష్కార వేదికలో అందిన 171 అర్జీలు

జిల్లా జాయింట్ కలెక్టర్

చిత్తూరు,నవంబర్ 04 : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కారంనకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ,డిఆర్ఓ మోహన్ కుమార్,చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు లతో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా అధికారులు అర్జీల పరిష్కారం లో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలకు అర్థ వంతమైన సమాధానమిస్తూ పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు.

మొత్తం: 171 అర్జీలు ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ శాఖకు సంబంధించి 131, పోలీస్ శాఖ 3, టి టి డి 1, జిల్లా అటవీ శాఖ 1,దేవాదాయ శాఖ 1, విద్యాశాఖ 1, పంచాయతీ 1, పంచాయత్ రాజ్ 1, డిఆర్ డిఏ 7, డ్వామా 1,స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ 1, మున్సిపల్ కమిషనర్ నగరి 1, ఏ పి ఎస్ పి డి సి ఎల్ 2, వెటర్నరీ శాఖ 8,ఇరిగేషన్ 1, మున్సిపల్ కమిషనర్ చిత్తూరు 2, ఆర్ బ్యూ ఎస్ 1, ఎ పి ఐ ఐ సి 1, డి యం హెచ్ ఓ 2, డి ఎస్ ఓ 1, హౌసింగ్ 1, యం పి డి ఓ గుడిపల్లి 1,మైనారిటీ వెల్ఫేర్ 1, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ట్రైనీ కలెక్టర్, ఆర్ డి ఓ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శివయ్య సన్నిధిలో మంత్రి అనిత తో పుష్పవతి

తిరుపతి నవంబర్ 4 మనం న్యూస్ ,: కపిలేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత మరియు టిడిపి రాష్ట్ర మహిళ కార్యవర్గ కార్యదర్శి వెంకట పుష్పావతి శివపార్వతులను దర్శించుకొన్నారని తెలిపారు . స్థానిక కపిలతీర్థం కపిలేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస మొదటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని కార్తీకమాసంలో కపిలేశ్వర స్వామి ఆలయం నందు జరిగే విశిష్టత గురించి వివరిస్తూ హోం మంత్రిని కపిల తీర్థంకు కొచ్చామని , ఆలయం వద్ద అనేకమంది మహిళలు వ్రతాలు నోములతో దీపారాధనలతో ఉన్న భక్తులను పలకరించి వారికి పసుపు కుంకుమ పూలు పండ్లు పంచిపెట్టామని తిరుపతి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు వెంకట పుష్పావతి తెలిపారు . ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత యుద్ధం వద్ద పూజలు చేస్తున్న భక్తులను కలిసిన అనంతరం ఆనందంతో భక్తి భావంతో మనసంతా పరవశించిపోయిందని ఇలాంటి పుణ్యక్షేత్రంలో ఉండడం మీ అదృష్టమని మంత్రి అనిత ఆనందపత్యం చేశారని పుష్పావతి తెలిపారు .

సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన వేమిరెడ్డి దంపతులు

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు గారికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం అమరావతిలోని సీఎం నివాసానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులు.. ఈ సందర్భంగా సీఎం ని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. టిటిడి బోర్డు మెంబర్గా అవకాశం కల్పించడంపై సీఎం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేవదేవుడి సేవకు అవకాశం రావడం సంతోషంగా ఉందని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా శ్రీవారి భక్తులకు సేవ చేస్తామని వారు స్పష్టం చేశారు.

విద్యుత్ బిల్లులు లేకుండా పథకం ప్రశంసనీయం

ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కావలి, మనం న్యూస్: ప్రజలకు ఉచిత విద్యుత్తును అందించేందుకే ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయని ఈ పథకం ప్రశంసనీయం అని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కావలి పట్టణంలోని తుమ్మలపెంట రోడ్ లోని స్పందన ఫంక్షన్ హాల్ నందు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "పి.ఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన " పథకం ద్వారా విద్యుత్ వినియోగదారులు పొందే ప్రయోజనాలను వివరించే అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ పలు సోలార్ ఏజెన్సీ వారు ఏర్పాటు చేసిన పరికరాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను విద్యుత్ అధికారులు పుష్పగుచ్ఛములు ఇచ్చి శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించలేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రజలను విద్యుత్తు బిల్లుల భారీ నుండి విముక్తి కలిగిం చేందుకే ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మనకు అందుబాటులో ఉన్న రామాయపట్నం లో 24 కోట్ల రూపాయలతోటి సోలార్ ప్లాంట్ నిర్మిస్తున్నామని తెలిపారు. సోలార్ వినియోగించడం వల్ల ప్రమాదాలతో పాటు, కాలుష్యాన్ని నివారించవచ్చునని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఈ సోలార్ బిగించుకొని ఉచిత కరెంటును పొందడంతో పాటు మీరు నిలువ చేసుకున్న కరెంటును ప్రభుత్వానికి అమ్ముకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ సోలార్ సిస్టం బిగించుకునేందుకు ప్రభుత్వం నుంచి 20 శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు. అంతేకాకుండా సోలార్ కొనుగోలు దారులకు బ్యాంకులు 80 శాతం రుణాలను మంజూరు చేస్తుందన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలందరూ కూడా ఉచితంగా విద్యుత్తును పొందాలనుకుంటే ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను అమలు చేయాలి

నాయుడుపేట, నవంబర్ 4, మనంన్యూస్: ప్రైవేటు పాఠశాలలు తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారులు సనత్ కుమార్, మునిరత్నంలు సూచించారు. సోమవారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో తల్లిదండ్రులకు పారదర్శకత కల్పించే దిశగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల బోధన తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు ఆయా యాజమాన్యాలు మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలన్నారు. అనంతరం ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నగర కార్పొరేటర్లతో సమావేశమైన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు ,మనం న్యూస్, (కార్పోరేషన్) నెల్లూరు రాంజీ నగర్ లోని తన కార్యాలయంలో వైసీపీ నెల్లూరు నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో సోమవారం కార్పొరేటర్లు వేలూరు ఉమా మహేష్, ఊటుకూరు నాగార్జున,కామాక్షి దేవి, కరిముల్లా, జయలక్ష్మి, నీలి రాఘవరావు, నేతాజీ సుబ్బారెడ్డి లతో సమావేశం నిర్వహించారు. మంగళవారం జరిగే మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం గురించి చర్చించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై చర్చించి..ప్రజా సమస్యలపై ముందుండి పరిష్కార దిశగా పోరాటాలు సాగించాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ఏ కష్టం వచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేసేలా కార్యక్రమాలు సాగించాలన్నారు.

ప్రభుత్వ నిధులను ప్రజా సంక్షేమానికే వెచ్చించండి..

ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా భావించండి..

పారిశుద్ధ్యం, రక్షిత మంచినీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించండి. మండల పరిషత్ సమావేశంలోఅధికారులకు దిశా నిర్దేశం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళరామకుప్పం: ప్రభుత్వ నిధులను ప్రజా సంక్షేమానికే వినియోగించి, వారి అభ్యున్నతికి బాటలు వేయాలని అధికారులను ఆదేశించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ప్రజలకు సేవ చేయడాన్ని పరమావిధిగా భావించాలని ఆయన సూచించారు. సోమవారం రామకుప్పం మండల తాహిశీల్దార్ కార్యాలయంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో.., ఎంపిపి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు , ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం నాయుడు , ఎమ్మెల్సీ శ్రీకాంత్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సురేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా రామకుప్పం మండల పరిధిలోని ప్రభుత్వ శాఖల అధికారులు శాఖల వారీగా.., తాము నిర్వర్తిస్తున్న విధులతో పాటు, ప్రజా సంక్షేమం కోసం వినియోగించిన నిధుల వివరాలను చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు తెలియజేశారు. అలాగే ప్రజలకు అందిస్తున్న సేవలను కూడా వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..,ప్రజలకు సేవ చేయడాన్ని అధికారులు పరమావధిగా భావించాలనీ, వర్షాల నేపథ్యంలో...పారిశుద్ధ్యం, రక్షిత మంచినీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని చిత్తూరు ఎంపీ అధికారులను ఆదేశించారు. రామకుప్పం మండలానికి సంబంధించి, అభివృద్ధిని ఎక్కడికక్కడ పెట్టించాలనీ..ఎంపిడివో, ఎంఆర్వో, జడ్పిటిసి, ఎంపిటిసిలకు సూచించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. విధినిర్వహణలో రాజీపడకుండా తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలన్నారాయన. మరోసారి తాను అధికారులతో సమావేశమై రామకుప్పం మండల అభివృద్ధి పై సమీక్షించనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో రామకుప్పం మండల ఎంపీడీవో లక్ష్మీకాంత్, తాహిశీల్దార్ కే బాబు, జడ్పిటిసి నితిన్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల ద్వారా అందే అర్జీల పరిష్కార దిశగా కృషి చేయాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

తిరుపతిటౌన్,నవంబర్ 04,మనం ప్రతినిధి : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో(%ూ+=ూ%) ప్రజల ద్వారా అందే ప్రతి అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రీ ఓపెన్ అయిన ప్రతి అర్జీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలోని పలు శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు అందిన అర్జీల పరిష్కారం మరియు రీ ఓపెన్ ఫిర్యాదుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్నికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సమస్య పరిష్కారం నిమిత్తం వచ్చే ప్రజల అర్జీలను ఎప్పటికప్పుడు తాసిల్దారులు, ఎంపీడీవోలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు ఎండార్స్మెంట్ ఇవ్వాలని, అర్జీలను నిర్ణీత గడువు లోపు నాణ్యమైన పరిష్కారం చూపాలని తెలిపారు. బియాండ్ ఎస్ ఎల్ ఏ కు వెళ్ళకుండా చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలు తిరిగి రీ ఓపెన్ కాకుండా సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు పరిష్కారం కాని సమస్యలకు సంబంధించి పరిష్కారం చేయకపోవడానికి గల కారణాలను అర్జీదారునికి వివరిస్తూ ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డి ఆర్ ఓ నరసింహులు, మున్సిపల్ కమిషనర్లు ఆర్డీవోలు, ఎంపీడీవోలు జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో 'కుప్పాన్ని' రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలపాలి...

టిడిపి అధినేత, ఏపీ. సీఎం. చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలి..,

బాధ్యతగా వ్యవహరించాలి..,

తెలుగు తమ్ముళ్ల ఐక్యతను చాటాలి..

సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమంలో టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం , ఎమ్మెల్సీ శ్రీకాంత్..

కుప్పం: సభ్యత్వ నమోదులో 'కుప్పాన్ని' రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలపాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, ఎమ్మెల్సీ శ్రీకాంత్... కుప్పం నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం, శాంతిపురం మండలాల్లో సోమవారం సభ్యత్వ నమోదు పై నిర్వహించిన అవగాహన కార్యక్రమాలకు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, ఎమ్మెల్సీ శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభ్యత్వ నమోదు వల్ల పార్టీ కార్యకర్తలకు వనగూడే ప్రయోజనాల పై అవగాహన కల్పించారు. విధిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సభ్యత్వాన్ని రెన్యూవల్ చేసుకోవడంతో పాటు, నూతనంగా సభ్యత్వ నమోదును చేయించి, సంఖ్యను పెంచాలని సూచించారు. తద్వారా పార్టీ ఆదేశించిన లక్ష్యాన్ని చేరుకోగలమని, సభ్యత్వ నమోదులో కుప్పాన్ని రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలవాలన్నారు. దీంతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆశయాన్ని నిలబెట్టిన వారిమవుతామని వారు అభిప్రాయపడ్డారు. ఐక్యంగా పనిచేసి సభ్యత్వ నమోదును పెంచాలని, పార్టీ ఖ్యాతిని మరింతగా ఇనుమడింప చేయాలని తెలియజేశారు. సభ్యత్వ నమోదుతో.. సమాజంలో గౌరవం పెరుగుతుందని, పార్టీ శ్రేణులకు బరోసానిస్తుందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు,ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, ఎమ్మెల్సీ శ్రీకాంత్ తెలిపారు.

ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కుప్పం టిడిపి సీనియర్ నేత డాక్టర్ సురేష్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మనోహర్ యాదవ్, జిల్లా ఎస్ఎస్సి అధ్యక్షులు కృష్ణ నాయక్, రామకుప్పం మండలాధ్యక్షులు ఆనంద్ రెడ్డి, శాంతిపురం మండల అధ్యక్షులు విశ్వనాథ నాయుడు, టిడిపి సీనియర్ నేత చలపతి స్వామి, మాజీ జెడ్పిటిసి టి మునిస్వామి, తెలుగు యువత మండలాధ్యక్షులు విశ్వనాథ్, టిడిపి నాయకులు నర్సింహులు, మునిస్వామి, ఆంజనేయ రెడ్డి, పట్ర నారాయణ, చిన్నికృష్ణ.. తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం లో టిడిపి శ్రేణులతో సమావేశమైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

రామకుప్పం : కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పై టిడిపి శ్రేణులకు అవగాహన కల్పించేందుకు సోమవారం రామకుప్పం మండలానికి చేరుకున్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. రామకుప్పానికి చేరుకున్న చిత్తూరు ఎంపీకి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సాదర స్వాగతం పలికారు. ముందుగా రామ కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామకుప్పం మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు నరసింహులు, మునిస్వామి, మనోహర్ యాదవ్, తదితరులతో కలిసి, టిడిపి సభ్యత్వ నమోదుకు సంబంధించి, సమాలోచన చేశారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. సభ్యత్వ నమోదులో కుప్పం నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలపాలని సూచించారు. తద్వారా టిడిపి అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టను మరింత పెంచిన వారిమవుతామని పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారాయన.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 38 వినతులు

కమిషనర్ ఎన్.మౌర్య

నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కు 38 వినతులను వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ప్రజల నుండి వచ్చిన వినతులు ఆయా విభాగాల అధికారులు వెంటనే పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలో నిర్మించిన మాస్టర్ ప్లాన్ రోడ్లలో అక్రమాలు జరిగాయని, నగరంలో ని సి.సి.రోడ్లలో ఉన్న గుంతలు పూడ్చాలని, లక్ష్మీపురం కూడలి తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు వేర్వేరుగా నిర్మించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, తమ వార్డుల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ అనిల్ కుమార్ కమిషనర్ ను కోరారు. తమ వద్ద మాస్టర్ ప్లాన్ రోడ్డుకు స్థలం తీసుకున్న టి. డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, తమ బిడ్డ జనన ధ్రువీకరణ పత్రం మార్పులు వారం అవుతున్న చేయలేదని, నగరపాలక సంస్థలో విలీనం అయినా సెట్టిపల్లి ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని, తన తల్లి పేరు మీద ఉన్న పన్ను ను వేరొకరికి మార్చారు పరిష్కరించాలని, రాహుల్ రెస్ట్ హౌస్ సమీపంలో డ్రెయినేజీ నీరు ఆగుతున్నాయని, మల్టి లెవల్ కార్ పార్కింగ్ పనులు జరుగుతూనే ఉన్నాయని దీంతో మా వ్యాపారాలు పూర్తి తగ్గాయని, మాకు ప్రత్యామ్నాయం చూపాలని వ్యాపారస్తులు కోరారు. అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన కమిషనర్ ఆయా విభాగాల అధికారులకు అర్జీలను కేటాయించారు. అన్ని అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, డి.సి.పి. మహాపతి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డి . ఈ.లు, ఏ.సి.పి.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

టీటీడీలో అట్టహాసంగా ప్రమాణస్వీకారమహోత్సవ కార్యక్రమం

తిరుపతి,04 నవంబరు,మనం న్యూస్: టీటీడీ ఉద్యోగుల సహకార పరపతి సంఘం (ఎంప్లాయిస్ బ్యాంకు) సభ్యుల పదవి ప్రమాణస్వీకార కార్యక్రమము సోమవారం రోజు టీటీడీ పరిపాలన భవనం ప్రాంగణంలోని మైదానంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీటీడీ ఉద్యోగులు పెద్దయెత్తున విచ్చేశారు. కార్యక్రమం అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులను టీటీడీ ఉద్యోగులు అభినందించి సన్మానించారు. ఎంప్లాయిస్ బ్యాంకు అధ్యక్షుడుగా కిషోర్ కుమార్, ఉపాధ్యక్షుడుగా తలారి మహేష్, కోశాధికారిగా ముని వెంకటరెడ్డి మరియు డైరెక్టర్లుగా గంగరాజు కుమార్, దోరైరాజ్, హేమసుధా, కలియుగ దైవం అయినటువంటి శ్రీ వేంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రమాణం చేస్తూ రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యల పై, హక్కుల పై రెట్టింపు ఉత్సాహంతో పోరాడి అన్ని సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎంప్లాయిస్ బ్యాంకును ప్రగతి పథంలో నడిపిస్తామని ఉద్యోగులకు అండగా ఉంటామని అన్నారు. మరోక సభ్యులు చీర్ల కిరణ్ ఈ కార్యక్రమానికి గైర్హాజరు అయ్యారు.

టెట్ లో 3D డిఎస్ సి అకాడమీ ప్రభంజనం

అత్యుత్తమ ఫలితాలపై హర్షం వ్యక్తం చేసిన... డాక్టర్ కిరణ్

వి కోట నవంబర్ 4 మనం న్యూస్: కొచింగ్ సెంటర్ ప్రారంభంలోనే అత్యుత్తమ ఫలితాలు కనబరిచిన **3D** డిఎస్ సి అకాడమీ సంస్థ.. వీకోట మండల కేంద్రంలోని సి వి ఆర్ ఎం డిగ్రీ కాలేజ్ నందు నూతనంగా నిరుద్యోగుల కోసం టెట్ పై కొచింగ్ సెంటర్ ప్రారంభించారు. అతి తక్కువ సమయంలోనే కొచింగ్ ఇచ్చి నిరుద్యోగుల్లో వారి ట్యాలెంట్ ను బయటకు తీశారు. ఏకంగా 150 మార్కులకు దగ్గరగా 4 గురు వ్యక్తులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచారు. సాయి దీప్తి 132,శ్రీలత 121,ఆయిషా 120, మీనాక్షి 114 సాధించారు. వీరి ప్రతిభ పై సంస్థ అధినేత డాక్టర్ కిరణ్, చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు.. అలాగే డి ఎస్ సి -2024 కొచింగ్ క్లాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

విమానాశ్రయాలకు ధీటుగా తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికీకరణ": సి. ఎం. రమేష్

తిరుపతి, నవంబర్ 5:"విమానాశ్రయాలకు ధీటుగా రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ" – లోకసభ ఎంపి,కేంద్ర రైల్వే కమిటీ ఛైర్ పర్సన్ సి. ఎం. రమేష్ అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలో వికసిత భారత్ లో భాగంగా దేశంలోని అన్ని రైల్వే స్టేషన్లను ఆధునికరించడం జరుగుతుందని, అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ లోని రైల్వే స్టేషన్లు కూడా కొత్త రూపును సంతరించుకోనున్నాయని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు, కేంద్ర రైల్వే కమిటీ ఛైర్ పర్సన్ డాక్టర్ సి.ఎం. రమేష్ అన్నారు.సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులతో కలిసి కేంద్ర రైల్వే కమిటీ సభ్యులు నేడు తిరుపతిలో సమావేశమై, తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించింది. ప్రయాణీకులకు మెరుగైన వసతులతో, అత్యున్నత ప్రమాణాలతో విమానాశ్రయాలకు ధీటుగా రాష్ట్రంలోని రైల్వే స్టేషన్ లను తీర్చిదిద్దడం జరుగుతుందని, అవసరమైన ప్రదేశాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిల నిర్మాణం, ప్రజావసరాలకు అనుగుణంగా తిరుపతి రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ సదుపాయం నిర్మించడం జరుగుతుందని ఈ పర్యటనలో పాత్రికేయులకు రమేష్ వివరించారు.

జిల్లా కలెక్టర్ ని కలిసిన ప్రెస్ క్లబ్ నూతన కమిటీ

తిరుపతిటౌన్, నవంబర్ 04,మనం ప్రతినిధి: తిరుపతి ప్రెస్ క్లబ్ కు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ని కలవడం జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి, ప్రధాన కార్యదర్శి బాలచంద్ర, కోశాధికారి చంద్రబాబుతో పాటు ఉపాధ్యక్షులు ప్రకాష్ బాబు, జాయింట్ సెక్రెటరీ మాధవ్, ఈసీ మెంబర్లు కలెక్టర్ ని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రెస్ క్లబ్ నిర్వహణ వ్యవహారాలపై ఆరా తీశారు. ప్రెస్ క్లబ్ సభ్యులు ఎన్నికల నిర్వహణ ను అడిగి తెలుసుకున్నారు. ప్రెస్ క్లబ్ కు సొంత భవనం లేని విషయాన్ని కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

రాష్ట్ర హోమ్ శాఖామాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారు ఈ రోజు ఉదయం తిరుపతి లో టీటీడీ ఈవో శ్రీ శ్యామలరావు ను కలసి ఉపమాక లోని శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు



నారద పుష్కరణలో లక్ష దీపోత్సవ కార్యక్రమం

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న దేవస్థానముకి అనుబంధమైన నారద పుష్కరణలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని కనులు పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి దంపతులు మరియు ఆలయ అధికారులు సిబ్బంది దేవస్థానం వేద పండితులు భక్తులు పాల్గొన్నారు.

కార్తికమాసం సందర్భంగా దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు మాజీ మంత్రి ఆర్కే రోజా గారు మరియు కుటుంబ సభ్యులతో కలిసి స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు.వీరికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారులి.ఈ కార్యక్రమంలో శ్రీ వారి సురేష్ , ప్రసాద్, ఈశ్వర్ సాయి, ముని తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో 1,72,565 మందికి శ్రీవారి దర్శనం

శ్రీవారి దర్శనాల్లో సామాన్య భక్తులకు పెద్దపీఠ తిరుమల,4నవంబర్,మనం ప్రతినిధి: శ్రీవారి దర్శనాల్లో సామాన్య భక్తులకు వారాంతాల్లో టీటీడీ పెద్ద పీఠ వేస్తోంది. శని, ఆదివారాల్లో అత్యధిక మంది భక్తులు శ్రీవారిని దర్శించుకునేలా టీటీడీ చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో గత శని, ఆదివారాల్లో 1,72,565 మందికి టీటీడీ శ్రీవారి దర్శనం కల్పించింది. శనివారం 88,076 మంది, ఆదివారం 84,489మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. నారాయణగిరి షెడ్ల వద్ద ఇటీవలే ఏర్పాటు చేసిన సర్వీస్ లైన్ తో భక్తులు క్యూలైన్ లో వేచి ఉండే సమయం తగ్గింది.డిప్యూటీ ఈవో లు హరీంద్రనాథ్, శ్రీ లోకనాథం, రాజేంద్ర లు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, ఔటర్ క్యూలైన్లు, నారాయణగిరి షెడ్ల ను నిరంతరం పర్యవేక్షిస్తూ టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకుల సహకారంతో భక్తులకు క్యూలైన్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. క్యూలైన్లలోని భక్తులకు అల్పాహారం, పాలు, తాగు నీటిని 24 గంటలు పంపిణీ చేశారు. భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేందుకు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు.

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం లో పాదరక్షకులు భద్రపరచుకున్న కొరకు వేలం ద్వారా23,54,759 రూపాయల ఆదాయం

కాణిపాకం నవంబర్ 4 మనం న్యూస్.శ్రీ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణధికారి కార్యాలయం నందు పాదరక్షకులు భద్రపరచుకును లైసెన్స్ హక్కునకు నిర్వహించిన బహిరంగ వేళము, సీల్ టెండర్లు, మరియు ఆన్లైన్ టెండర్లు నిర్వహించగా సీల్ టెండర్లు ద్వారా 23,54,759 రూపాయలు (1 సంవత్సరం కాలపరిమితి) అమర్నాథ్ గారు దక్కించుకున్నారు, మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం ఎదురుగా బంకు నిర్వహించుకున్నటుగాను మరియు కళ్యాణ కట్ట ఎదురుగా బంకు నిర్వహించుకొను, గోమయం లైసెన్స్ హక్కు ఎవరు పాల్గొనలేనందున వాయిదా వేయడమైనది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో శ్రీ గురు ప్రసాద్ గారు, ఏఈఓ కృష్ణారెడ్డి, సూపర్డెంట్ బాల రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే యస్.సి.వి నాయుడు

శ్రీకాళహస్తి, నవంబర్ 04,మనం న్యూస్. మాజీ శాసన సభ్యులు యస్. సి. వి నాయుడు కార్తీక సోమవారం సందర్భంగా శ్రీకాళహస్తి వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికి, ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం ఆయనను కండువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా యస్. సి. వి నాయుడు మాట్లాడుతూ, కార్తీక సోమవారం నాడు వాయులింగేశ్వరుడు అయిన పరమశివుణ్ణి దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలు, భక్తులు అందరూ ఆ వాయులింగేశ్వరుణ్ణి దర్శించుకుని, ఆయన ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలోపాటు గోగినేని భాస్కర్ నాయుడు, వినయ్ లు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు.

స్పైసి పారడైస్ తనిఖీలు నిర్వహించిన అధికారులు.

ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అన్వేష్

నగరపాలక సంస్థ పరిధిలోని స్పైసీ పారడైజ్ హోటల్లో నగరపాలక సంస్థ, ఫుడ్ సేఫ్టీ అధికారులు కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు సోమవారం మధ్యాహ్నం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని గాంధీ విగ్రహం సమీపంలోని స్పైసి ప్యారడైజ్ హోటల్ పై వచ్చిన ఫిర్యాదుల మేరకు తనిఖీ చేసి తాత్కాలికంగా మూసివేసామని అన్నారు. సోమవారం మధ్యాహ్నం తమ సిబ్బందితో పాటు, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ గారితో కలిసి హోటల్ ను తనిఖీ చేశామని అన్నారు. హోటల్లో అపరిశుభ్రంగా ఉండడం, స్టాక్ వద్ద భారీ సంఖ్యలో బొద్దింకలు ఉండడం, సేఫ్టీ నమూనాలు పాటించకపోవడం గుర్తించామని అన్నారు. ఆ మేరకు ప్రతినెలా పెస్ట్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని, గోడలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, కిచెన్ నందు మూతలు కలిగిన పాత్రలు వాడాలని సూచించామని అన్నారు. డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని, కోల్డ్ స్టోరేజ్ సరైన పద్ధతిలో అమలు చేయాలని, వంట మనుషులు, పనిచేయువారు ఎలాంటి అంటూ వ్యాధులు లేకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించి సర్టిఫికెట్లు పొందాలని పొందాలని సూచించమని అన్నారు. స్టాకు కొన్నప్పుడు, వినియోగించినప్పుడు స్టాక్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని నగరపాలక సంస్థ లైసెన్సులు ఫుడ్ లైసెన్సులు కనపడే విధంగా ఉంచాలని తెలిపామని అన్నారు. వినియోదారులకు నాణ్యమైన ఫుడ్ అందించాలని అన్నారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ హోటల్లో తీసిన ఆహార పదార్థాలు శాంపుల్స్ హైదరాబాదు ల్యాబ్ కి పంపామని, మూడు వారాల లోపల రిపోర్ట్స్ వస్తాయని అన్నారు. తనిఖీలు కనుగొన్న లోపాలను సరిదిద్దుకోవాల్సిందిగా నోటీసులు ఇచ్చామని అన్నారు. వారు హోటల్ నందు తనిఖీల్లో తెలిపిన లోపాలను సరిదిద్ది తిరిగి తెరుచుకునేందుకు అనుమతి ఇస్తామని హెల్త్ ఆఫీసర్ తెలిపారు. ఆయన వెంట శానిటరీ సూపర్ వైజర్స్ చెంచయ్య, సుమతీ తదితరులు ఉన్నారు.

కోవిడ్ సమయంలో నిలిచిన రైళ్ల పునరుద్ధరణ, కొత్త రైళ్ల కోసం వినతి

పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ దృష్టికి పలు సమస్యలు నివేదించిన ఎంపీ డా.మద్దిల గురుమూర్తి.

కోవిడ్ సమయంలో నిలిచిన రైళ్లను పునరుద్ధరించడంతో పాటు కొత్త రైళ్లను తిప్పాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి కోరారు. పలు రైల్వే అభివృద్ధి పనులు, వాటిపై అధ్యయనం చేసేందుకు తిరుపతికి వచ్చిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ బృందాన్ని ఎంపీ గురుమూర్తి సోమవారం కలిశారు. తిరుపతి తాజ్ హోటల్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎంపీ పలు ప్రతిపాదనలు కమిటీ ముందుంచారు.

కొత్తగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటుకు వినతి

తిరుపతి – కాట్పాడి, తిరుపతి – గూడూరు, తిరుపతి నుండి ధర్మవరం, తిరుపతి – యర్రగుంట్ల, తిరుపతి – శ్రీకాళహస్తి నడికుడి మార్గాలను పరిధిగా చేసుకొని తిరుపతి కేంద్రంగా కొత్తగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలనీ ఎంపీ కోరారు. తిరుపతి ఆధ్యాత్మిక నగరం మాత్రమే కాకుండా ప్రముఖ విద్యాసంస్థలకు, పలు పారిశ్రామిక వాడలకు కేంద్రగా ఉందని ఈ జోన్ ఏర్పాటుతో సరకు రవాణా, ప్రయాణికుల రవాణా మెరుగుపడి వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి ఈ రైల్వే జోన్ తోడ్పడుతుందని ఎంపీ అన్నారు.

వందేభారత్ రైళ్ళ సేవలకు వినతి

తిరుపతి, రేణిగుంట మీదుగా నెల్లూరు–మైసూర్ మార్గంలో వందేభారత్ ఎక్స్ ప్రెస్ నడపాలి. ఈ రైళ్లను ప్రవేశ పెట్టడం వల్ల భక్తులు, పర్యాటకులకు ఎంతో ప్రయోజనం వుంటుందని ఎంపీ తెలిపారు.

తిరుపతి – విశాఖపట్నం మధ్య వందే భారత్ స్లీపర్ రైలు ప్రవేశ పెడితే వివిధ వర్గాల ప్రయాణికులకు ఎంతో లాభమని ఎంపీ తెలిపారు. కీలకమైన ఈ మార్గంలో వందే భారత్ స్లీపర్ రైలు ప్రవేశ పెట్టాలనే డిమాండ్ను పరిగణలోకి తీసుకోవాలని ఆయన కోరారు.

కొత్త రైళ్ల సేవలు:

తిరుపతి – బ్రహ్మపూర్‌బీ తిరుపతి – వారణాసి , అయోధ్యబీ తిరుపతి – షిర్డీ (ప్రతిరోజూ)బీ నెల్లూరు – తిరువణ్ణామలై (తిరుపతి %ఉ% చిత్తూరు) రైళ్లను ప్రవేశ పెట్టాలని ఎంపీ గురుమూర్తి ప్రతిపాదించారు. అలాగే కొత్త మెమో రైళ్లు తిరుపతి నుంచి నెల్లూరుబీ తిరుపతి – కడప మార్గాల మధ్య ప్రవేశ పెట్టాలని కోరారు.

ఇప్పటికే ఉన్న రైళ్ల పొడిగింపు, షెడ్యూళ్లకు మార్పులు:

ప్రస్తుతం చిత్తూరు వరకు నడుస్తున్న వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (12798) కుప్పం వరకు పొడిగించాలి.

సికింద్రాబాద్ నుంచి గూడూరు మధ్య నడుస్తున్న సింహపురి ఎక్స్‌ప్రెస్ (12710) తిరుపతి వరకు పొడిగించాలి.

తిరుపతి – సికింద్రాబాద్ మధ్య వారంలో అయిదు రోజులు మాత్రమే నడుస్తున్న పద్మావతి ఎక్స్‌ప్రెస్ (12763)ని ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రతిరోజూ నడపాలి.

పాకాల, ధర్మవరం, గుంతకల్ మీదుగా వారానికి రెండు రోజులు నడుస్తున్న తిరుపతి–సికింద్రాబాద్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12731)ని ప్రతి రోజూ నడపాలి.

రుపతి – రామేశ్వరం మధ్య వారంలో 3 రోజులు నడుస్తున్న మీనాక్షి ఎక్స్‌ప్రెస్ ప్రతి రోజూ నడపాలి.తిరుపతి –బెంగళూరు మధ్య వారంలో 3 రోజులు నడుస్తున్న ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజూ నడపాలి.తిరుపతి – కోయంబత్తూరు మధ్య వారంలో 4 రోజులు నడుస్తున్న ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజూ నడపాలి.తిరుపతి – షిర్డీ వారానికి ఒక రోజు మాత్రమే నడుస్తున్న రైలుని ప్రతి రోజూ నడపాలి.

రైళ్లను ఆపడానికి అభ్యర్థన:

వెందోడు రైల్వే స్టేషన్‌లో రైలు నంబర్లు 17405/17406 కృష్ణా ఎక్స్‌ప్రెస్, 17480/17489 తిరుపతి %–% పూరి – తిరుపతి ఎక్స్‌ప్రెస్, తిరుమల ఎక్స్‌ప్రెస్‌లను ఆపాలి.

దక్షిణ రైల్వే జోన్ పరిధిలోని నాయుడుపేట, సూళ్లూరుపేట స్టేషన్లలో చెన్నై ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 12604), నవజీవన్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్లు 12655/56), కాకినాడ పోర్ట్–చెంగల్పట్టు ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నంబర్ 17644) నిలుపుదల కోసం అభ్యర్థించడం జరిగింది. చెన్నై నుంచి సూళ్లూరుపేట వరకు నడుస్తున్న మెమూ రైళ్లను నాయుడుపేట వరకు పొడిగించవలసినదిగా కోరారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధి:

రేణిగుంట నుంచి గూడూరు, తిరుపతి నుండి రేణిగుంట మధ్య 3వ లైన్ అభివృద్ధి ఎంతో అవసరం. ఈ మార్గంలో ప్రయాణికులు రద్దీ ఎక్కువగా వుంది. ఈ రెండు స్టేషన్ల మధ్య రైళ్లు ఎక్కువగా నడపబడుతున్నందున, మూడవ లైన్ సులభతరమైన కార్యకలాపాలను అనుమతిస్తుంది, నిరీక్షణ సమయం, ఆలస్యాన్ని తగ్గిస్తుంది, రేణిగుంట రైల్వే స్టేషన్‌ను మరింత అభివృద్ధి చేయాలి.

గూడూరులోని అంబేద్కర్ నగర్ సమీపంలో %×, ××% పట్టణాలను కలిపే అండర్‌పాస్ వెంకటగిరి, రాజంపేట, రాపూరు, పొదలకూరు వంటి పట్టణాలకు ప్రయాణించేందుకు ప్రధాన మార్గంగా ఉంది. ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉన్నందువలన ఇరుకుగా ఉన్న ఈ అండర్‌పాస్‌ను సాఫీగా విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారికీ తెలియజేసారు. అలాగే తిరుపతి – కాట్పాడి మార్గాన్ని డబల్ లైన్ చెయాలనీ ప్రతిపదించడం జరిగింది.

రేణిగుంట రైల్వే స్టేషన్ తిరుపతికి సేవలందించే ఒక ప్రధాన జంక్షన్, రేణిగుంట స్టేషన్‌కి "తిరుపతి ఈస్ట్" స్టేషన్‌గా పేరు మార్చడం, తిరుచానూరు స్టేషన్‌ను తిరుపతి సెంట్రల్‌గా మార్చనకు పరిశీలించాలి. ఈ పేరు మార్పు ప్రయాణికులకు మెరుగైన స్పష్టతను అందించడానికి, తిరుపతి నగరానికి సేవలు అందించే కీలక స్టేషన్‌గా మారుతుందని స్టాండింగ్ కమిటీ దృష్టికి తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి తీసుకెళ్లారు.

స్విమ్స్ ఆధ్వర్యంలో కారూరులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

తిరుపతి, నవంబరు 4 మనం న్యూస్ :స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో సోమవారం రామాపురం పిహెచ్ సి పరిధిలోని కారూరు విలేజ్ హెల్త్ సెంటర్ లో పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ జరిగింది.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ కోసం మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.కాగా, నవంబరు 5న పేర్నాడు పిహెచ్ సి పరిధిలోని దామానెల్లూరులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు జరుగనుంది.ఈ కార్యక్రమంలో రామాపురం వైద్యాధికారి డాక్టర్ ఆర్.జయశ్రీదేవి, స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ జి.హరిత, డాక్టర్ ఎవి.చైతన్యభాను, సర్పంచ్ నిత్య, సచివాలయ కార్యదర్శి సురేష్ బాబు, స్థానిక నాయకులు ఆర్కె సుందర్ రెడ్డి, నీలకంఠం, జీవా, సూపర్వైజర్ ఎం.రాజకుమారి, ఎంల్ హెచ్ పి ఇ.కల్యాణి, ఏఎన్ఎంలు విజయమ్మ, పార్వతి, నర్సింగ్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

తిరుమల తిరుపతిలో గంజాయి, గుట్కా, సారా ప్యాకెట్లను

వాటాలు వేసుకుని మరి ఏ విధంగా అమ్మించిన చరిత్ర వైసీపీ నేతలకు దక్కుతుంది

ఈరోజు తిరుపతి ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం

గొల్ల నరసింహ యాదవ్ గారు , తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మాట్లాడుతూ.....

నిన్న జరిగిన వైయస్సార్సీపి పార్టీ మీటింగ్ లో వాళ్లు మంత్రులు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాము ఎందుకంటే గత ప్రభుత్వ హయాంలో ఈ ఉమ్మడి చిత్తూరు జిల్లాకి ఎన్ని కంపెనీలు తీసుకొచ్చా?, ఎంత అభివృద్ధి చేశారు?, ఎన్ని ప్రాజెక్టులు పూర్తి చేశారు? అది ప్రజలకు చెప్పాలి కానీ రాష్ట్ర నేతలు జగన్ రెడ్డికి ముఖ్య సలహాదారులు మాట్లాడుతారు ఈ రాష్ట్రంలో ఎంత అభివృద్ధి చేస్తే ప్రజలు మీకు 11 సీట్లు ఇచ్చారనేది చిత్తశుద్ధితో పరిశీలన చేసుకోవాలి తల్లి చెల్లి కి న్యాయం చెయ్యాలన్న దానిపై ఎవరో అక్కడ మాట్లాడలేదు, బాబాయి హత్య పై ఎవరు ప్రస్తావించలేదు,టీటీడీ నిధులకుకన్నం వేసిన వ్యక్తులు పై మాట్లాడేందుకు ఎవరికి కూడా నోరు రాలేదు తిరుపతికి ఏ ఒక్క మంచి పని చేశారని చెప్పుకునేందుకు వారికి నోటి మాట రాలేదు ఎంతసేపు కుప్పంలో గెలుస్తాం కుప్పంలో గెలుస్తాం అని జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రోజా ముక్త కంఠంతో ఏ విధంగా డప్పు కొట్టుకున్నారు మనం చూశాం మరి ప్రతిపక్ష హోదా కూడా జగన్ రెడ్డికి లేకుండా కేవలం 11 సీట్లుకె ప్రజలు పరిమితం చేశారు ఎందుకు ప్రజలు అక్కడికే పరిమితం చేశారో దాన్ని పరిశీలించుకోండి ముందు చంద్రబాబు నాయుడు గారి పై ఆవాకులు చవాకులు తేలడం వల్ల మీకు ఒరిగేదేమీ లేదు

కరుణాకర్ రెడ్డిని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షునిగా చేసి ఏదో రేపు తెల్లారికి జగన్ రెడ్డి సీఎం అయిపోయినట్టు పార్టీ అధ్యక్ష పదవికి కూడా ప్రమాణ స్వీకారం చేపించడం చాలా విడ్డూరంగా ఉంది. చిన్న బిడ్డ వాడమాలా పేట దగ్గర అత్యాచారం చేసి చంపబడితే చిత్తూరు జిల్లా ప్రతిష్టలు దిగజార్చిన నటి రోజా అక్కడికి వెళ్లి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉండాల్సింది పోయి దౌర్భాగ్య రాజకీయాలు చేస్తుంది. వారి పరిపాలనలో ఎన్ని అక్రమాలు జరిగాయి? ఎంతమంది ఆత్మహత్య? చేసుకున్నారు వారి హయాంలో ఎన్ని హత్యలు ఇక్కడ తిరుపతిలో కరుణాకర్ రెడ్డి గాని, చెవిరెడ్డి గాని జరిపించారు వాటి వివరాలు మొదట బయట పెట్టాలి అని తెలిపారు. తిరుమల తిరుపతిలో గంజాయి, గుట్కా సారా ప్యాకెట్లను వాటాలు వేసుకుని మరి ఏ విధంగా అమ్మించిన చరిత్ర వైసీపీ నేతలకు దక్కుతుంది అని తెలిపారు. చిత్తూరు జిల్లాలో మైన్స్ మినిస్టర్ గా పెద్దిరెడ్డి రామచందర్ రెడ్డి చిత్తూరు జిల్లా మైన్స్ మొత్తం అక్రమ పద్ధతిలో కొల్లగొట్టేశారు దాని గురించి వైసీపీ పెద్దలు మాట్లాడితే బాగుంటుంది అంతేగాని అక్రమాలన్నీ వారు చేసి మాపై యూటర్న్ పద్ధతిలో బురద జల్లడం ఎంతవరకు ప్రజలకు అబద్ధాలు చెబుతారని ప్రశ్నించారు? ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ పులిగోరు మురళీ కృష్ణారెడ్డి, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, రాజయ్య, మీడియా కోఆర్డినేటర్ చెంగయ్య, ఎస్సీ నాయకులు వెంకటరత్నం, బీసీ నాయకులు చిత్తూర్ రవిశంకర్, గంధం బాబు తదితరులు పాల్గొన్నారు

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల,04 నవంబరు,మనం న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని సోమవారం ఉదయం నైవేద్య విరామ సమయం అనంతరం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు అందులో ప్రధానంగా మాజీ స్పీకర్ సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సి బీటెక్ రవి, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, మాజీ మంత్రి అంబటి రాంబాబు, సెంట్రల్ రైల్వే స్టాండింగ్ కమిటీ అధ్యక్షుడు సీఎం రమేష్, మెంబర్ లక్ష్మణ్, సినీ నటులు మధునందన్, చైతన్య కృష్ణ లు వేరు వేరుగా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

తిరుమలలో "కాలం చెల్లిన మహావృక్షాలను" తొలగించండి!

శ్రీవారి భక్తుల భద్రత విషయంలో "చేతులు కాలాక ఆకులు పట్టుకున్న" చందంగా కాకుండా టిటిడి అటవీశాఖ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని నవీన్ విజ్ఞప్తి.తిరుమలలో ఆదివారం రెండు మహావృక్షాలు విరిగి కార్లపై పడి కార్లు ధ్వంసం అయ్యాయని శ్రీవారి అనుగ్రహంతో ఎటువంటి ప్రాణం నష్టం జరగలేదన్నారుతిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కొండపైన కాలం చెల్లిన పెద్ద చెట్లు విరిగి భక్తులపైన,వాహనాల పైన పడకుండా,ప్రాణనష్టం జరగకముందే ముందస్తు చర్యలలో భాగంగా కాలం చెల్లిన మహా వృక్షాలను గుర్తించి టిటిడి ఫారెస్ట్ అధికారులు యుద్ధ ప్రాతిపాదికన వెంటనే తొలగించాలన్నారు!తిరుపతిలోని "గోవిందరాజ స్వామి" ఆలయ ప్రాంగణంలో గతంలో మహావృక్షం విరిగిపడి ప్రాణం నష్టం జరిగిందని,తిరుమల "జాపాలి ఆంజనేయ స్వామి" ఆలయ ప్రాంగణంలో కొమ్మ విరిగి భక్తులపై పడి గాయాలయ్యాయని అలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా టీటీడీ అనుబంధ ఆలయాల ప్రాంగణాలలోని కాలం చెల్లిన మహా వృక్షాలను టిటిడి ఫారెస్ట్ అధికారులు వెంటనే తొలగించాలన్నారు!టిటిడి ఫారెస్ట్ అధికారులు టిటిడి నిబంధనలకు లోబడి కాలం చెల్లిన మహా వృక్షాలను తొలగించే "కాంట్రాక్టు పనులను" అన్యమతస్తులకు కేటాయించకుండా టిటిడి టెండర్లలో పాల్గొనే అవకాశం ఇవ్వకూడదన్నారు!టిటిడి ఫారెస్ట్ అధికారులు తిరుమల కొండపై 863 %ంఅశ్రీజవతీ శ్ధిఎ% మహావృక్షాల తొలగింపునకు ఇటీవల పిలిచిన టెండర్లలో బెంగళూరుకు చెందిన అన్యమతస్తులు సైతం టెండర్లు వేయడాన్ని భక్తులు గుర్తించారని టిటిడి ఫారెస్ట్ అధికారులు గుర్తించకపోవడం శోచనీయమని వెంటనే టిటిడి ఈవో అడిషనల్ ఈఓ చొరవ తీసుకొని అన్యమతస్తులు వేసిన టెండర్ ను రద్దు చేస్తూ తగు చర్యలు చేపట్టాలన్నారు!తిరుపతి "అలిపిరి నుంచి చెర్లోపల్లి" వరకు జూపార్క్ మీదుగా వేసిన డబల్ రోడ్డు విస్తరణలో భాగంగా,అలాగే తిరుమల కొండపై "ఔటర్ రింగ్ రోడ్డు" పనుల సందర్భంగా తొలగించిన శ్రీగంధం చెట్లతో పాటు ఇతర వృక్షాలను టిటిడి ఫారెస్ట్ అధికారులు ఎక్కడ భద్రపరిచారని అసలు అవి ఉన్నాయా లేవా అన్న అనుమానాలు భక్తులలో కలుగుతున్నాయనన్నారు ! తిరుమల శ్రీవారి భక్తుల భద్రత దృశ్య కాలం చెల్లిన మహా వృక్షాలను తొలగించే కాంట్రాక్టు పనులను టీటీడీ నిబంధనలకు లోబడి కాంట్రాక్టర్లను ఎంపిక చేయాల్సిన బాధ్యత టిటిడి ఉన్నతాధికారులపై ఉందన్నారు

విద్యుత్తు అంతరాయం ఏర్పడు తుంది అని ఏపి.ఎస్పీడి సీయల్ ఆపరేషన్ డివిజన్ కార్య నీర్వహ అధికారి విన్నకోటి చంద్ర శేఖర్ రావ్

ప్రజలకు విజ్ఞప్తి రేపు తేదీ 05.11.2024 అనగా మంగళవారము ఉదయం 09బీ00 గంటల నుండి మధ్యాహనం 01:00 గంట వరకు 33/11 కేవీ విద్యుత్ మరమ్మతుల కారణంగా మరియు చెట్టు కొమ్మలు క్లియరెన్స్ వర్క్ కొరకు విప్పమనుపట్టెడ, సూరప్ప కసం, బ్రాహ్మణ పట్టు, పాటూరు, వినాయక నగర్, కొత్తూరు లో నీ గ్రామాలలో విద్యుత్తు అంతరాయం ఏర్పడు తుంది అని ఏపి.ఎస్పీడి సీయల్ ఆపరేషన్ డివిజన్ కార్య నీర్వహ అధికారి విన్నకోటి చంద్ర శేఖర్ రావ్ సోమవారం నాడు సాయంత్రం పత్రిక ప్రకటన ద్వారా తెలియచేశారు. కావున ప్రజలు విద్యుత్ లో నీ అంతరాయన్ని గమనించి సహకరించాలని కోరుతున్నాము..

మదనపల్లెలో ఈనెల 14న మందకృష్ణ మాదిగ మహాసభ

పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయండి

ఎమ్మార్పీఎస్ జాతీయనేత నరేంద్రబాబు మాదిగ పిలుపు

మదనపల్లె, నవంబరు 4(మనం న్యూస్) మదనపల్లెలో ఈనెల 14న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆత్మీయ సమ్మేళన మహాసభను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జాతీయనేత నరేంద్రబాబు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాదిగ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నరేంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నిర్వహించే మాదిగ ఆత్మీయ సమ్మేళన మహాసభకు మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. ఈనేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం సుమారు 30 ఏళ్లుగా ఎన్నో ఉద్యమ పోరాటాలు చేశారన్నారు. తెలంగాణలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ మహాసభకు దేశప్రధాని నరేంద్రమోదీ ముఖ్యఅతిథిగా హాజరై వర్గీకరణకు

సానుకూలంగా స్పందించి..హామీ ఇచ్చారన్నారు. మాదిగల ఆత్మీయ మహాసభకు ప్రధాని హాజరు కావడం దేశచరిత్రలో ఇదే తొలిసారన్నారు. అంతటి మహాశక్తి మందకృష్ణ మాదిగ మదనపల్లెకు విచ్చేయడం ఆనందంగా ఉందన్నారు. మదనపల్లెలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళన మహాసభకు రాయలసీమ జిల్లాల నుంచి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, మాదిగ కులస్తులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలంటూ నరేంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు రవీంద్రలు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ మహాసభను విజయవంతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ముఖ్యంగా దళితుల్లో చైతన్యం తీసుకొచ్చి వేలాదిమందిని ఈ మహాసభకు రప్పిస్తామన్నారు. మాదిగలు సైనికుల్లా పనిచేసి మహాసభను జయప్రదం చేయాలంటూ నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వాసు, రాజా, నరసింహులు, తిరుపాల్, చౌడప్ప, ప్రతాప్, మురళీ, చిన్నా, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ ఆధ్వర్యంలో కారూరులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో సోమవారం రామాపురం పిహెచ్ సి పరిధిలోని కారూరు విలేజ్ హెల్త్ సెంటర్ లో పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ కోసం మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.కాగా, నవంబరు 5న పేర్నాడు పిహెచ్ సి పరిధిలోని దామానెల్లూరులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు జరుగనుంది.ఈ కార్యక్రమంలో రామాపురం వైద్యాధికారి డాక్టర్ ఆర్.జయశ్రీదేవి, స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ జి.హరిత, డాక్టర్ ఎవి.చైతన్యభాను,

సర్పంచ్ నిత్య, సచివాలయ కార్యదర్శి సురేష్ బాబు, స్థానిక నాయకులు ఆర్కె సుందర్ రెడ్డి, నీలకంఠం, జీవా, సూపర్వైజర్ ఎం.రాజకుమారి, ఎంల్ హెచ్ పి ఇ.కల్యాణి, ఏఎన్ఎంలు విజయమ్మ, పార్వతి, నర్సింగ్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మా అనుభవం లో ఉన్న వ్యవసాయ భూములకు

డి కె టి పట్టాలు,పాసు పుస్తకాలు మంజూరు చేయాలని

గిరిజన కార్పొరేషన్ ద్వారా రాయితీ పై రుణాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ కు అర్జీలను అందజేసిన యానాదులు

చిత్తూరు, నవంబర్ 04 : సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమంలో గుడిపాల, కార్వేటినగరం మండలాలకు చెందిన గిరిజన(యానాది) ప్రజలు, డి కె టి పట్టాలు,మరియ గిరిజన కార్పొరేషన్ ద్వారా రాయితీ పై రుణాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి కి సమస్యల అర్జీలను అందజేశారు.

అందులో గుడిపాల మండలం,నారగల్లు పంచాయతీ,నారగల్లు ఎస్ టి కాలనికి చెందిన సుమారు 16 కుటుంబాల గిజనలు (యానాదులు) గత 30 సంవత్సరాలు గా ప్రభుత్వ భూమి లో ఉన్న రాళ్లు,మూళ్ళ పొదలు తొలగించి చదును

చేసుకొని అందులో వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నాముని, మా అనుభవంలో ఉన్న భూములను కొంత మంది అగ్ర కులస్తులు మా పై దౌర్జన్యం చేసి మా భూములు తీసుకోవడం జరిగిందని,గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములను పరిశీలించి,మా పై దయవుంచి మా అనుభవంలో ఉన్న భూములను సర్వే చేసి మాకు డికెటి పట్టాలు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని, సి. మణి, కల్పన, పి.సంతమణి,రాము కోరుతూ జాయింట్ కలెక్టరు కు అర్జీని అందజేశారు.

మీ భూములను పరిశీలించి పరిష్కరం చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ వారికి చూచించారు.

2.కార్వేటి నగరం మండలం,కేశవకుప్పం ఎస్టీ కాలనీకి చెందిన సుమారు 15 కుటుంబాల యానాది ప్రజలు మా కు ఎలాంటి జీవనాధారం లేదని మాకు గిరిజన కార్పొరేషన్ ద్వారా రాయితీ పై రుణాలు మంజూరు చేయాలని పి.జ్యోతి,పి.చిన్నక్క,టి.వల్లెమ్మ,పి.శోభ,పి.నీల,కె.జ్యోతి,యం.నాగ మ్మ,పి.చిట్టెమ్మ,పి. రఘు,పి.దుర్గ,వెంక టరామయ్య, అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ కు అందజేశారు.ఈ అర్జీలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

జగమంత శివోహయి శైవ క్షేత్రాలు కిటకిట...

చంద్రగిరి, నవంబర్ 4,మనం న్యూస్ : కార్తీక మాసం పురస్కరించుకొని మొదటి సోమవారం జగమంత శివోహయి- శైవ క్షేత్రాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం వేకువజావన ప్రధాన ఆలయాలు చంద్రగిరి లో శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయం మరియు తొండవాడ రుద్ర పాదాల ముక్కోటి. స్వర్ణముఖి నదిలో కోనేర్లలో భక్తులు పుణ్య స్థానాలు ఆచరించారు.అనంతరం భక్తులుదర్శించుకున్నారు.రుద్రపాదాల ముక్కోటి శ్రీ ఆనందవల్లి సమేత అగస్వేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ఉదయం రుద్రాభిషేకం అర్చకులు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ మొక్కల వెంకటరమణారెడ్డి, అర్చకులు డాక్టర్ ఆర్ శివకుమార్ వర్మ, ముక్కోటి ఆలయ చైర్మన్ మొగిలి రఘురామిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు

ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ కేంద్రం లో తనిఖీలు

రామచంద్రపురం: వ్యవసాయం చేసే రైతుల కోసం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన శ్రీ బాలమురుగన్ ట్రేడర్స్ ఎరువులు పురుగు మందులు, విత్తనాల విక్రయ కేంద్రాన్ని (ఫర్టిలైజర్ దుకాణాన్ని) వ్యవసాయ అధికారిణి స్రవంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం పురుగు మందుల మరియు విత్తన విక్రయ కేంద్రంలో సేల్స్ అండ్ స్టాక్ రిజిస్టర్ లను , ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రబీ సీజన్ లో రైతులకు కావల్సిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె షాప్ యజమాని ఆదేశించారు. రైతులకు ఎమ్మార్పీ ధరలకు కాకుండా అధిక ధరలకు పురుగు మందుల మరియు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందజేయాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు అధిక ధరలకు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావాలని కోరారు.

శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల బుక్ లెట్ ఆవిష్కరించిన టీటీడీ ఈవో

తిరుపతి(టీటీడి),4నవంబర్,మనం ప్రతినిధి: తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబరు 28 నుండి డిసెంబరు 6వ తేదీ జరుగనున్న కార్తీక బ్రహ్మోత్సవాల రోజువారి కార్యక్రమాల బుక్ లెట్ ను సోమవారం టీటీడీ ఈవో జె.శ్యామలరావు ఆవిష్కరించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల ఈవో కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 28వ తేదీ ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయన్నారు. డిసెంబరు 2వ తేదీ గజవాహనం, డిశెంబరు 3న బంగారు రథం, డిశెంబరు 5న రథోత్సవం, డిశెంబరు 6వ పంచమితీర్థం వుంటుందని తెలిపారు. భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, డెప్యూటీ ఈవోలు శ్రీ గోవింద రాజన్, శ్రీమతి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన మనికంటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కాణిపాకం నవంబర్ 4 మనం న్యూస్.శ్రీ స్వామివారి అనుబంధ దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయము నందు ఈరోజు మొదటి కార్తీక సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకము మరియు ఆలయం ప్రాంగణంలో ఉసిరి చెట్టు క్రింద దీపాలను వెలిగిస్తున్న మహిళలు.

ఘనంగా శ్రీ సద్గురు యోగి నారాయణ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ కార్యక్రమం

కుప్పం నవంబరూ4 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ కి సంబంధించి చెరువు కట్ట వద్ద కైవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న శ్రీ సద్గురు యోగి నారాయణ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ కార్యక్రమాన్ని సద్గురు యోగి నారాయణ బలిజ సేవా ట్రస్ట్ అధ్యక్షులు ప్రభాకర్ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం మాట్లాడుతూ, కుప్పంలో శ్రీ యోగి నారాయణ విగ్రహాన్ని కైవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిష్టించడం శుభపరిణామం అన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున అన్ని సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ బాగుండాలని ఆశీస్సులు అందించిన వ్యక్తి కైవరం తాతయ్య అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, బలిజ రూరల్ అధ్యక్షుడు వెంకటేష్ ,కౌన్సిలర్ సోము ,రాజ్ కుమార్,గంగమ్మ దేవాలయం మాజీ డైరెక్టర్ మంజునాథ్ జనసేన నేత నరేష్,వి సి మంజునాథ్, ఆర్మగం మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్.నాయుడుకు అభినందనలు తెలిపిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

ఐరాల నవంబర్ 4 మనం న్యూస్. పూతలపట్టు నియోజకవర్గం.తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ఛైర్మన్ గా నియమితులైన టీవీ5 ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు గారికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు అభినందలు తెలియజేశారు. సోమవారం ఉదయం హైదరాబాదులోని టీవీ5 కార్యాలయంలో బిఆర్.నాయుడు గారిని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు, పూతలపట్టు నియోజకవర్గ అడ్మిన్ కో- మేనేజర్ మేదర్లమిట్ట మోహన్ నాయుడు గార్లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం టీవీ5 ఛైర్మన్ బిఆర్.నాయుడు గారితో కొంత సేపు భేటి అయిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్, నియోజకవర్గ అడ్మిన్ కో- మేనేజర్ మేదర్లమిట్ట మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కార్తీకమాసం సందర్భంగా మొగలి ఆలయంలో మహిళా భక్తులతోప్రత్యేక పూజలు

ఆలయము చుట్టుపక్కల కార్తీకమాసం దీపాలు

బంగారు పాల్యం నవంబర్ 4 మనం న్యూస్: మండలంలోని మొగిలి ఆలయంలో మొదటి సోమవారం కావడంతో కార్తీక మాసం మొగిలి ఆలయంలో అంగరంగ వైభవంగా మహిళా భక్తులచే దీపాలు వెలిగించి మహిళా భక్తులు తమ మొక్కలను తెచ్చుకున్నారు. ఆలయానికి కార్తీక మాసం సందర్భంగా మండలంలోని మొగిలి. మొగిలి వారి పల్లి. బలిజిపల్లి. బంగారుపాలెం. టేకు మంద. కేజీ సత్రం. గుండ్ల కట్ట మించి. జిల్లాలో చిత్తూరు. పలమనేరు. వి కోట. బైరెడ్డిపల్లి. కుప్పం. అన్నమయ్య జిల్లా మదనపల్లి. పుంగనూరు.చౌడేపల్లి. పీలేరు. బాలాజీ జిల్లా. తిరుపతి. చంద్రగిరి. కర్ణాటక. తమిళనాడు. మహిళా భక్తులుభారీ సంఖ్యలో పాల్గొని సోమవారం కాడముతో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొగిలి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు కూడా ధరించారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ కార్య నిర్వహణ అధికారి మునిరాజు. భక్తులకు అన్ని వసూలు ఏర్పాటు చేశారు. ఆలయం తరలివచ్చిన ఆలయకులు దండుపాని గురుకులు. సోమేశ్వర గురుకుల. అష్టైశ్వర్య గురుకుల రెడ్డప్ప గురుకుల. భక్తులకు ప్రత్యేక పూజలు ఏలిచారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మధు బాలాజీ భక్తులకు అన్ని వసూలు ఏర్పాటు చేశారు. పలువురు భక్తులు పాల్గొన్నారు

పృధ్విభౌతిక కాయానికి నివాళి అర్పించిన టీడీపీ నాయకులు

శ్రీకాళహస్తి రూరల్, నవంబర్ 04,మనం న్యూస్.మండలంలోని చల్లపాలెం బీసీ కాలనీ కి చెందిన పి పృద్వి ఆకస్మిక మృతి చెందారు. సోమవారం ఆయన భౌతిక కాయానికి శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కామేశ్వర యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడుపూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

స్మశాన వాటికి ముళ్ల పోదల తొలిగింపు

శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 04,మనం న్యూస్.మండలంలోని చర్లపాలెం బీసీ కాలనీ స్మశాన వాటికలో ముళ్ళ చెట్లను పొదలను తెలుగుదేశం పార్టీ నాయకులు రాచగున్నెరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు జెసిబి సహాయంతో తొలిగించారు. గ్రామస్తుల కోరిక మేరకు ఆయన సోమవారం ముళ్ల పోదల తొలిగింపు కార్యక్రమం చేపట్టారు.

సబ్ రిజిస్టర్ కు డిప్యుటీ సీఎం చిత్రపటం అందజేత

తోట్టంబేడు, నవంబర్ 04,మనం న్యూస్.తిరుపతి జిల్లా తొట్టంబెడు సబ్ రిజిస్టర్ కార్యాలయం లో పవన్ కళ్యాణ్ అభిమానులందరు కలసి ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్ర పటమును రిజిస్టర్కు అందజేశారు.ఆయన కార్యాలయం లోని ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పటము ప్రక్కనే ఉప ముఖ్య మంత్రి ఫోటోను రిజిస్టార్ చేతుల మీదుగా అలంకరింప జేశారు. కార్యక్రమంలో అమ్మపాలెం రమణారెడ్డి , అరి గల వేణుగోపాల్ నాయుడు , కొట్టిడి మధు, పగడాల ప్రతాప్,పగడాల సుధాకర్, సుబ్బారావు, కాళహస్తి చిరంజీవి, ప్రసాద్ కంధాడు సుధాకర్, బళ్లారి. నరేంద్ర, ఈగల బాలాజీ, రవి పాల్గొన్నారు.

మృత్యుంజయ స్వామి ఆలయంలో విశేష పూజలు

భక్తి శ్రద్ధలతో కేదారి నోములు

చౌడేపల్లి నవంబర్ 4 మనం న్యూస్..... స్థానిక మృతుంజేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు మండల వ్యాప్తంగా భక్తులు తరలివచ్చి కేదారి నోము లను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు అభిషేక ప్రియుడు అయిన మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో ప్రధానార్చకుడు రాజశేఖర్ దీక్షితులు కుమారస్వామి మహేష్ ల ఆధ్వర్యంలో అభిషేకాలు అర్చనలు గావించారు కేదారి నోముల వ్రత మహత్యాన్ని భక్తులకు వివరించారు రాష్ట్రం నుంచి కాకుండా తమిళనాడు కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి అర్చన అభిషేక పూజల్లో పాల్గొన్నారు వారికి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు

టెంపుల్ సిటీ తిరుపతికి కొత్త రైల్వే డివిజన్

యాత్రికులకు, ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరం

సీఎం రమేష్‌గారికి టిడిపి అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ గారు మెమరాండం



గౌరవ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, సెంట్రల్ రైల్వే స్టాండింగ్ కమిటీ మెంబర్ సీఎం రమేష్ గారికి తిరుపతిలో భారత రైల్వే వారు చేయాల్సిన అభివృద్ధి పనులపై తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ గారు మెమరాండం ఇవ్వడం జరిగింది. మెమరాండం లో పొందుపరిచిన అభివృద్ధి పనులు గురించి మీడియాతో మాట్లాడుతూ.....

విశాఖపట్నం సౌత్ కోస్ట్ న్యూ రైల్వే జోన్‌గా భారతీయ రైల్వే ప్రకటించింది. దానికి తోడు విజయవాడ, గుంటూరు, గుంతకల్లు కొత్త రైల్వే డివిజన్లను ప్రకటించి, తిరుపతిని కూడా కొత్త రైల్వే బాలాజీ డివిజన్‌గా ప్రకటించాలని ప్రతిపాదించాలని కోరుతున్నాను. టెంపుల్ సిటీ తిరుపతికి కొత్త రైల్వే డివిజన్‌గా మారితే యాత్రికులకు, ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

తిరుపతి బస్టాండ్ వద్ద అంబేద్కర్ సర్కిల్ దక్షిణం వైపు నుంచి వెంకటేశ్వర థియేటర్ వైపు రైల్వే అండర్ బ్రిడ్జి. ప్రజల ట్రాఫిక్ నియంత్రణ కోసం రైల్వే అండర్ బ్రిడ్జిని త్వరగా మంజూరు చేయాలని నేను అభ్యర్థిస్తున్నాను.తిరుపతిలోని తిరుచానూరు రైల్వే స్టేషన్‌కు అదనంగా రెండు ప్లాట్‌ఫారమ్‌లను జోడించి, ఆ కొత్త ప్లాట్‌ఫారమ్‌పై కొత్త రైళ్లను నడిపేందుకు ప్రతిపాదన తీసుకురావాలి.సికింద్రాబాద్ నుండి గూడూరు జంక్షన్ వరకు ఉన్న సింహపురి ఎక్స్‌ప్రెస్‌ను ప్రయాణికుల సౌకర్యార్థం రేణిగుంట జంక్షన్ వరకు పొడిగించాలని నేను కోరుతున్నాను. తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసి మదనపల్లి, కాట్పాడికి లోకల్ రైళ్లను తిరుపతి నుంచి నడిపేలా అభివృద్ధి చేయాలి.తిరుపతి నుంచి కాట్పాడి జంక్షన్ వరకు ఉన్న సింగిల్ లైన్‌ను డబుల్ లైన్‌గా మార్చే ప్రతిపాదనను కోరుతున్నానుతిరుపతి నుండి కోయంబత్తూరు మరియు బెంగుళూరుకు ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు వారానికి మూడు రోజులు మాత్రమే నడుస్తుంది, ప్రజల సౌకర్యార్థం ప్రతిరోజు నడపాలని నేను ప్రతిపాదించాలనుకుంటున్నాను.పదేళ్ల క్రితం తిరుపతి నుండి వారణాసికి వారానికి మూడు రోజులు నడిచే రైళ్లు 10 సంవత్సరాల క్రితం రద్దు చేయబడ్డాయి, భారతీయ రైల్వేలు ఈ తిరుపతి నుండి వారణాసి రైళ్లను మునుపటిలా కొనసాగించాలని కోరుకుంటున్నాను.తిరుపతి నుంచి రామేశ్వరం వెళ్లే మీనాక్షి ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రస్తుతం వారానికి మూడు రోజులు మాత్రమే నడుస్తుండగా, ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలనేది ప్రతిపాదన.తిరుపతి నగరంలోని హోండా షోరూమ్ సమీపంలో రైల్వే అండర్ బ్రిడ్జి ఇప్పటికే మంజూరు చేయబడింది. భారీ ట్రాఫిక్ నియంత్రణ కారణంగా, ఈ రైల్వే అండర్ బ్రిడ్జి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని నేను అభ్యర్థిస్తున్నాను.

తిరుపతి పట్టణంలో పదమావతి ఫ్లోర్ మిల్లు వద్ద,సెట్టిపలి రైల్వే గేట్ సమీపమున ఇప్పటికే రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరైంది, రద్దీ ఎక్కువగా ఉన్నందున, ఈ రైల్వే అండర్ బ్రిడ్జి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. శ్రీకాళహస్తి నుంచి నడికుడి వరకు కొత్త రైలు మార్గం ఇప్పటికే మంజూరైంది. ఈ కొత్త రైలు మార్గాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను.తిరుపతి నగరంలోని పద్మావతి మహిళా కళాశాల సమీపంలోని కళాశాల విద్యార్థులకు మరియు ప్రజా సౌకర్యాల ప్రయోజనం కోసం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఈ కొత్త ప్రతిపాదనను తీసుకురావాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో తిరుపతి కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ,పార్లమెంట్ కార్యదర్శి %ూ%.యశ్వంత్ రెడ్డి, రాజయ్య, మీడియా కోఆర్డినేటర్ చెంగయ్య, బిసి సెల్ నాయకులు చిత్తూర్ రవిశంకర్ యాదవ్, చల్ల, గంధం బాబు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో రోడ్లపై ఎక్కడా గుంతలు ఉండకూడదు.

కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని ప్రధాన వీధులు, చిన్న వీధుల్లో ఎక్కడా గుంతలు లేకుండా పూడ్చాలని కమిషనర్ ఎన్.మౌర్య ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో రోడ్లపై గుంతలు పూడ్చడం, గత వారం ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సోమవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 15 లోపు నగరంలో అన్ని వీధుల్లో గుంతలు లేకుండా పూడ్చేందుకు యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే పలుచోట్ల ఇంజినీరింగ్ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని, పనులు వేగవంతం చేయాలని అన్నారు. ప్రతి సోమవారం ప్రజల నుండి వచ్చిన వినతులను ఏ మేరకు పరిష్కరించారని తెలుసుకుని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. అలాగే నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత బాగా చేపట్టాలని అన్నారు. పెండింగ్ పన్నులు వసూళ్లు త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నగరంలో అనధికారిక లేఔట్లు, భవన నిర్మాణాలు పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్స్ సేతుమాధవ్, రవి, డిసిపి మాహాపతి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, సూపరింటెండెంట్లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు,

రైతు కు పెట్టుబడి సాయం మరిచినట్లే నా..

పలమనేరు (తవణం పల్లె) మనం న్యూస్, నవంబర్ 3 : రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ మరచినట్లేనా అనే విధంగా సోమవారం తవణం పల్లె గ్రామ సచివాలయం నందు చిల్ల సిపిఐ జిల్లా రైతు సమైక్య అధ్యక్షులు నాయకులు టి జనార్ధన అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిపారు. ఎన్నికల హామీ ప్రకటనలో వివక్ష తగదు.

విజయాడైరీ,చక్కెర ఫ్యాక్టరీలను పునః ప్రారంభించాలి

సత్వరం మామిడి బోర్డు ఏర్పాటు చేయాలి. ఎపిరైతు సంఘం,ఎఐటియుసి..

ఎన్నికల సందర్భగా రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి వైశాంగానికి పెట్టుబడి సాయ? 20,000 అందజేస్తామని ఇచ్చిన హామీ నేటికి అమలు చేయక పోవడం దుర్మార్గమని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్య క్ష,కార్యదర్శులు, డా//టి. జనార్దన్, కె. మునిరత్నం నాయుడు పేర్కొన్నారు.

రైతు సంఘాల సమన్వయ కమిటీ పిలుపు మేరకు సోమవారం అరగొండ సచివాలయం వద్ద ఏపీ రైతు సంఘం అధ్వర్యం కార్యనిర్వహణాధికారి మురుగేశ్ కు వినతి పత్రం అందేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మేరకే రైతాంగం ఓట్లు వేసి చంద్రన్నను గెలిపించారని నేడు మరిచిపోవాలను కుంటే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. పెట్టుబడి సాయం ? 13,500 నుండి 20వేలకు పెంచి రైతన్నని ఆదుకుంటామని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. జిల్లాలో కరువు మండలాల ప్రకటనలో వివక్ష తగదని తీవ్ర వర్షాభావ పరిస్థితుల లో పడమటి మండలాలు మొత్తం కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు .పాడి రైతులను ఆదుకునేందుకు వెంటనే విజయ డైరీని, సహకార చక్కెర కర్మాగారాన్ని పునః ప్రారంభించాలని, ఎన్నికల హామీ మేరకు మామిడి బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కరువు నుండి శాశ్వత విముక్తి కోసం 40 ఏళ్ల క్రితం ప్రారంభించి, నేటికీ పూర్తికాని హంద్రీ-నీవా ప్రాజెక్టుకు బడ్జెట్లో ? 2000 కోట్లు కేటాయించాలని , విశాఖ ఉక్కు ను ప్రైవేటు చేయరాదని , కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజన్, రైతు నాయకులు బాలచందర్, అశోక్, రామచంద్ర, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన చిత్తూరు జిల్లా పురుషుల షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపికలు

రామకుప్పం , నవంబర్ 5 మనం న్యూస్: రామకుప్పం మండలం డా బి ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో, చిత్తూరు జిల్లా సీనియర్స్ బాలురు షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపికలను ఘనంగా నిర్వహించినట్లు అసోసియేషన్ చేర్మన్ మహేష్ మరియు కార్యదర్శి వేణుగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూల్ లో నవంబర్ 9,10 జరగబోయే ఏడవ రాష్ట్రస్థాయి పురుషుల షూటింగ్ బాల్ పోటీలలో చిత్తూరు జిల్లా జట్టుకి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.పవన్ కళ్యాణ్ తెలియజేసారు. ఈ కార్యక్రమానికి కోశాధికారి సెల్వం, వైస్ ప్రెసిడెంట్ లు లోకనాథం , రమణ రెడ్డి, జాయింట్ సెక్రటరీ జబీర్, పి. ఈ.టి. లు స్వాతి, జమున, సబితా పాల్గొన్నారు

సుఖ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఏపిఎం తిరుమల రాజు

చిన్నగొట్టిగల్లు నవంబర్ 4 మనం న్యూస్: సుఖ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎర్రావారిపాలెం మండల వెలుగు ఏపియం తిరుమల రాజు అన్నారు. సోమవారం అంగన్వాడీ కేంద్రం నందు కోర్ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు వ్యాధుల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపిఎం తిరుమల రాజు మాట్లాడుతూ ఎయిడ్స్,గనేరియా, సిఫిలిస్ హెచ్చిఎస్ ఏజి వంటి సుఖ వ్యాధుల బారిన పడవద్దని కోరారు. విచ్చలవిడి శృంగారాలుతోనే సుఖ వ్యాధులు వస్తాయన్నారు. క్షణ కాల ఆవేశానికి గురైన ఎంతోమంది యువత సుఖ వ్యాధుల బారిన పడి తమ జీవితాలను అర్ధాంతరంగా భుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆయన తన విచారాన్ని వ్యక్తం చేశారు. కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ సమాజంలో చాప కింద నీరులా వ్యాపిస్తున్న ఎయిడ్స్ వ్యాధిని అరికట్టాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని కోరారు. వ్యాధి నిర్ధారణ కొరకు ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేసుకోవాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఏ ఆర్ టి ద్వారా ప్రభుత్వం మెరుగైన మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కోర్ సంస్థ ప్రతినిధి విజయలక్ష్మి మాట్లాడుతూ కండోమ్ల ప్రాధాన్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త రెడ్డి రాణి, సంఘమిత్ర సబీనా తదితరులు పాల్గొన్నారు.



టెన్నిస్ లో సత్తా చాటిన అబుబాకర్ సిద్ధిక్ ని సత్కరించిన ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య.

శ్రీకాళహస్తి, నవంబర్ 04,మనం న్యూస్,కాకినాడలో డీఎస్ఎ స్టేడియంలో అండర్ 19 స్టేట్ లెవెల్ టెన్నిస్ విభాగంలో మూడవ స్థానం సాధించి డిసెంబర్ లో జరిగే నేషనల్ కి సెలెక్ట్ అయిన ఎం జి ఎం కళాశాల విద్యార్థి అబుభాకర్ సిద్దిక్ ను

ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య సోమవారం సత్కరించి అభినందనలు తెలిపారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆ దిశగా తమ పిల్లలను క్రీడలు పట్ల తల్లిదండ్రులు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తద్వారా విద్యార్థులలో శారీరక దారుఢ్యం తో పాటు ఆరోగ్యపరంగాను, ఆలోచన పరంగాను ఉత్సాహంగా ముందుంటారని ఈ సందర్భంగాఆమె తెలియజేశారు. కార్యక్రమంలో ఎంజీఎం కాలేజ్ ప్రిన్సిపల్ వి.ఎస్ రత్నం, విద్యార్థి తండ్రి తహలీల్ పాల్గొన్నారు.౦

గార్గేయ స్వామికి ఘన హారతి



సోమల నవంబర్04 మనం న్యూస్ :పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం అన్నెమ్మ గారి పల్లె పంచాయతీ దుర్గం కొండలో వెలసిన గార్గేయ మునీశ్వర స్వామికి కార్తీక సోమవారం పూజలు ఘనంగా నిర్వహించారు. వేకువ జామున నాలుగు గంటలకే ప్రధానార్చకులు ఆలయానికి చేరుకుని ఆలయ శుద్ధి చేయించారు. అనంతరం సుగంధ ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేక పూజలు చేశారు. విశేష అలంకరణలు చేసి మహా మంగళహారతి సమర్పించారు. తదుపరి శివమాల ధరించిన అశేష మంది భక్తులకు దర్శన వసతి కల్పించారు. తదుపరి గ్రామస్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అర్చకులు స్వామి వారి పవిత్ర విభూది తీర్థప్రసాదాలను అందజేశారు.

డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఏకతా దినోత్సవం

(మనం న్యూస్ నవంబర్ 4): వెదురుకుప్పం మండలం కేంద్రంలో డాక్టర్ వై.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ ఏకతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద ఈ దినోత్సవం యొక్క ప్రాధాన్యత గురించి క్లుప్తంగా వివరించారు. ఆర్థిక శాస్త్రం మరియు చరిత్ర విభాగాలు ఐ.క్యూ.ఏ.సి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. చరిత్ర విభాగం ఉపన్యాసకులు డాక్టర్ శివయ్య, సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ దేశ ఏకీకరణలో కీలక పాత్ర పోషించిన విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలివ్వాలని 108 సిబ్బంది నిరసన

వి కోట నవంబర్ 4 మనం న్యూస్: తమ మూడు నెలల బకాయి వేతనాలు వెంటనే

విడుదల చేయాలని, సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ వి కోట మండలంలోని 108 ఉద్యోగులు సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సేవలందిస్తూ 24 గంటలపాటు విధులు నిర్వహిస్తున్న తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మూడు నెలలుగా పెండింగులో ఉన్న జీతాలు విడుదల చేయాలని, అదేవిధంగా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి లక్ష్మీనారాయణ జనరల్ సెక్రెటరీ చిత్తూరు జిల్లా. ఏ శంకర్ నారాయణ వైస్ ప్రెసిడెంట్ పలమనేరుడివిజన్. తోటి శివభూషణంకమిటీ మెంబర్ బి ధనపాల్ కమిటీ మెంబర్ మరియు ఏం రవిశంకర్, జిలానీ,పావని,హిమగిరి, గౌస్ భాష, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ అభివృద్ధి కి కట్టుబడి ఉంటా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.

నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కి కృషి చేస్తామని సమస్యలు తమ దృష్టికి తీసుకు వస్తే ప్రభుత్వం నుంచి అందాల్సిన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం శ్రీకాళహస్తి మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో వివిధ పంచాయతీలలో ఉన్న సమస్యలు వాటి పరిష్కారాలు గురించి సంబంధిత శాఖల అధికారులు వివరించారు.గ్రామాలలో సిసి రోడ్లు డ్రైన్లు, స్ట్రీట్ లైట్స్, పారిశుద్ధ్యం ఎక్కడ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం నుంచి అందించాల్సిన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

శ్రీకాళహస్తి నూతన ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని

ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, నవంబర్ 04,మనం న్యూస్.శ్రీకాళహస్తి నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని స్థానిక కూరగాయల మార్కెట్ సమీపంలోని పాత మీసేవ మిద్దెపైన శ్రీకాళహస్తి నూతన ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. గతంలో ఏరియా ఆసుపత్రి సమీపంలో ని అన్నా క్యాంటిన్ లో ప్రెస్ క్లబ్ నిర్వహిస్తుండగా తిరిగి అన్నా క్యాంటిన్ ప్రారంభించడం తో నూతన ప్రెస్ క్లబ్ ను మీ సేవ మిద్దె పైన ఏర్పాటు చేశారు.ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు పాత్రికేయులు ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, శ్రీకాళహస్తి జెడ్పిటిసి కాపిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధులు గారి మురళిని పరామర్శించిన బియ్యపు మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి, నవంబర్ 04,మనం న్యూస్.మాజీ కౌన్సిలర్, మాజీ రిపబ్లిక్ క్లబ్ అధ్యక్షులు సిద్దులగారి మురళి ని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సోమవారం పరామర్శించారు.అనారోగ్యం కారణంగా ఆయన నివాసంలో ఉన్న మురళీ ని బియ్యపు మధుసూదన్ రెడ్డి , దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, సిరాజు భాషా, గోరా భాష,కంట ఉదయ్ కుమార్, పటాన్ ఫరీద్, ఫజల్, బుల్లెట్ జై శ్యామ్, గరికపాటి చంద్ర,శ్రీవారి సురేష్ , చింతామణి పాండు,ఉత్తరాజి శరవణ,విజయ్ కుమార్ రెడ్డి,గణేష్ అట్ల రమేష్, తీగల చిన్న,గణేష్, అప్పీని సుధాకర్,నరసింహులు, కిరణ్ ,యానాదయ్య తదితరులు పరామర్శించారు.

దివ్యాంగులకు పెట్రోల్ /డీసెల్ రాయితీ పై ధరఖాస్తులు ఆహ్వానం.

చిత్తూరు నవంబర్ 04: చిత్తూరు జిల్లా లోని దివ్యాంగులు ఏదైనా సొంత వ్యాపారం చేస్తుండడం గాని గుర్తింపు కలిగిన ప్రైవేటు సంస్థలలో పని చేస్తూ సొంత మూడు చక్రాల మోటరు వాహనాలు గల శారీరక దివ్యాంగుల నుంచి పెట్రోల్ /డీసెల్ రాయితీ కోసం ఈ నెల నవంబర్ 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సహాయ సంచాలకులు,విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అధికారి ఏ.వై శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు తో పాటు సదరం మెడికల్ సర్టిఫికేట్, తెల్లరేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా పుస్తకం మొదటి పేజి, వ్యాపారం/సంస్థలలో పని చేస్తున్నట్లు ధృవీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్ ,వాహన రిజిస్ట్రేషన్ పత్రాలతో ధరఖాస్తు చేసు కోవాలని, నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్య క్రమంలో మంజూరు చేయబడునని సహాయ సంచాలకులు,విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 08572-296506 (చిత్తూరు) ఫోన్ నెంబరులో సంప్రదించాలి.

పార్టీలో వర్గాల పోరు పెట్టాలని చూస్తున్నారు

ఈశ్వర్ రెడ్డి

తిరుపతి ప్రెస్ క్లబ్ నవంబర్ 4 మనం న్యూస్. : పార్టీలో వర్గాల పోరు పెట్టాలని చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చూస్తున్నారని టిడిపి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం తిరుపతి రూరల్ మండల పరిధిలో జరిగిన వైసిపి చిత్తూరు, తిరుపతి జిల్లాల అధ్యక్షుడిగా భూమన కరుణాకర్ రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమంలో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన అక్కస్సును వెల్లబుచ్చారన్నారు. తన కుమారుడు ఓటమికి తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరి పేర్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టిడిపికి చెందిన వారు ఆ పార్టీ అభ్యర్థి గెలుపుకు పనిచేస్తారే గాని అవతలి పార్టీ వారికి ఎలా పనిచేస్తారని, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన ఆరోపణలు చాలా విడ్డూరంగా ఉన్నాయన్నారు. తన గురువు అయిన భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు అభినయ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్లు రానీయ్యకుండా తెరవెనుక ప్రయత్నాలు చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జిల్లాలోనే కాదు, రాష్ట్రంలో కూడా ఎవ్వరూ అనుభవించని 5 పదవులను చెవిరెడ్డి ఒక్కరే అనుభవించారన్నారు. తన కుమారుడిని పసికందుతో పోల్చి ఇంతమంది కలిసి ఓడిచ్చారని టిడిపి నేతల పేర్లు చెప్పడం చూస్తుంటే టిడిపి క్యాడర్లో వర్గపోరు సృష్టించడానికే అని తెటతెల్లమైందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి ఎమ్మెల్యే పులివర్తి నాని కృషి చేస్తున్నారన్నారు. వైసిపి క్యాడర్పై ఇప్పటి వరకు మేము ఒక్క కేసు అయిన అక్రమంగా నమోదు చేయించామా అని ప్రశ్నించారు. ఇకనైనా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజికవర్గ అభివృద్ధికి సహరించాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు రమేష్ రెడ్డి, కత్తి సుధాకర్, మధు, కన్నయ్య నాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.



మండల కార్యాలయంలో ప్రజా స్పందనలో అర్జీలు సమర్పిస్తున్న అర్జీదారులు.

బంగారుపాళ్యం సూర్య వాస్తవం న్యూస్ నవంబర్ 4: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం 11:30 గంటలకు తమ సమస్యలను అర్జీ రూపంలో అర్జీదారులు సమర్పించుకున్నారు.

అర్జి దారుల అర్జీలను పరిశీలించిన మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ భూ సమస్యల పట్ల, మండల కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని అర్జీదారులకు తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో మండల సర్వేయర్ లావణ్య, మండల వ్యవసాయ అధికారి సాగరిక, ఐసిడిఎస్ అధికారులు పలువురు పాల్గొన్నారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్యం గణన స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ.

బంగారుపాళ్యం.తవణంపల్లి నవంబర్ 4. మనం న్యూస్: చిత్తూరు జిల్లా తవణంపల్లి మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వెలుగు కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్య గణన (స్కిల్ డెవలప్మెంట్) పై తవణం పల్లె మండలంలోని అందరు సచివాలయ సిబ్బందులకు మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం ఒక్కరోజు శిక్షణ ఇవ్వడం జరిగినది. ఎం.పీ.డీ.వో ఎన్. రెడ్డి బాబు మాట్లాడుతూ నైపుణ్యం ఏ.పీ.పీ నందు ఇంటింటి సర్వే చేసి 15 సం "నుండి 59 సం "వయస్సు గల వారిని గణన చేయవలసి ఉంటుందని తెలిపారు.ఈ సర్వే నందు 8 ప్రొఫైల్స్ పూర్తి చేయాలని విద్యా అర్హతలు, నివాసం, ఉద్యోగం, శిక్షణ, తదితరాలపై వివరాలు సేకరించి ఏ .పి .పి నందు పొందు పరచవలేనని తెలిపిపారు.ఈ కార్యక్రమం నందు ఎం.పీ.పీ జడ్పిటిసి ఎం.పీ.డీ.వో ఈవోపీఆర్డి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

ఆలయ కమిటీ ఏకగ్రీవం

అధ్యక్షుడు గా గురునాథ్

ప్రధాన కార్యదర్శి గా మల్లికార్జున రెడ్డి

సోమల నవంబర్04 మనం న్యూస్: సంతాన ప్రాప్తి కి ప్రసిద్ధ గాంచిన శ్రీ సంతాన నేల మల్లికార్జున స్వామి ఆలయం పాలక మండలి కమిటీ ఏక గ్రీవంగా ఎన్ను కున్నట్లు ఆలయ పాలక మండలి గౌరవ అధ్యక్షుడు మల్లయ్య మాజీ అధ్యక్షుడు మల్లిరెడ్డి సోమవారం తెలిపారు. గత పాలక మండలి కాల పరిమితి ముగియడంతో నూతన కమిటీ అందరి బందువుల సమక్షంలో ఎంపిక జరిగింది. అధ్యక్షుడు గా బీదం గురునాథ్, ప్రధాన కార్యదర్శి గా కామిరెడ్డి మల్లికార్జున రెడ్డి తో 21 మంది ని వివిధ హోదాలో ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కమిటీ సభ్యులతో పాటు ఆలయ పరిదికి చెందిన వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 54 అడుగుల విగ్రహం ప్రతిష్టించి నేటికి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక పూజలు.

మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభి రెడ్డి

కోరిన కోర్కెలను తీర్చే విలవేల్పు దైవం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి..

పాకాల, నవంబర్ 5,మనం న్యూస్:తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఊట్లవారిపల్లి సమీపాన ఆనందగిరి పై వెలసిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 54 అడుగుల విగ్రహం ప్రతిష్టించి నేటికి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక పూజలు మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభి రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఆలయ చైర్మన్ మహాసముద్రం పట్టాభి రెడ్డి మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 54 అడుగుల విగ్రహం ప్రతిష్టించన నాటి నుండి నేటి వరకు ప్రతిరోజు భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు.54 అడుగుల విగ్రహం ప్రతిష్టించి నేటికి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ.ఓ యువరాణి,జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్,ఆలయ సిబ్బంది భాస్కర్,మణి,తదితరులు

మండల అధికారులను సన్మానించిన ఎంపీపీ అమరావతి.

బంగారుపాళ్యం నవంబర్ 4. మనం న్యూస్: చిత్తూరు జిల్లా ప్రాతలవట్ట నియోజకవర్గం బంగారుపాలెం మండల కేంద్రంలో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ రాజ్ ఏ ఈ గోవర్ధన్ కృష్ణ, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ సేతు మాధవులను సోమవారం మధ్యాహ్నం 12.30 లకు అధికారులు సిబ్బంది దుశ్యాల్వ కప్పి అధికారులు , సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా వైసిపి మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ఎంపీపీ అమరావతి వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి కో ఆప్షన్ నెంబర్ అన్ను అధికారులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో శ్రీధర్ మండల విప్ హేమచంద్ర ఎంపీటీసీ షబీనా తదితరులు పాల్గొన్నారు

డయేరియా ప్రబలకుండా జాగ్రత్తలు వహించండి

కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్) కలుషిత తాగునీటితో ప్రబలే డయేరియా పట్ల ప్రజలందరికీ అవగాహన పెంచి నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ హెల్ప్ లైన్ సహాయం తీసుకునేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సూర్యతేజ తెలిపారు. నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సచివాలయం కార్యదర్శులతో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో "డయేరియా నివారణ - తాగునీటి నాణ్యత" అంశంపై సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ కలుషిత తాగునీటి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులైన డయేరియా, దోమల ద్వారా వ్యాపించే మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, ఇతర వ్యాధులను అరికట్టడానికి ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షలో అదనపు కమిషనర్ నందన్, యస్. ఈ. రామ్ మోహన్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, అర్బన్ ఫామిలీ వెల్ఫేర్ అధికారి జిజియా బాయి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, శానిటేషన్ విభాగం అధికారులు, సచివాలయం అమెనిటీస్, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

అమరావతి అభివృద్ధి పనులకు తొలగిన అడ్డంకులు

రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు అన్నీ పూర్తి

మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): అమరావతి అభివృద్ధి పనులకు అడ్డంకిగా ఉన్న పాత టెండర్లను క్లోజ్ చేసే మార్గం సుగమం అయ్యిందని, త్వరలోనే నూతన టెండర్లను పిలిచే ప్రక్రియను ప్రారంభించి రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులను అన్నింటినీ పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 39 వ సీఆర్డీఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని... ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అమరావతి అభివృద్ధి పనులకు సంబందించి 2014-19 మధ్యకాలంలో రూ. 41 వేల కోట్ల విలువైన టెండర్లను పిలిచి, వాటిలో దాదాపు రూ. 35 వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. వీటిలో హైకోర్టు, అసెంబ్లీ భవనాలతో పాటు ప్రధాన రహదారులు, ఇతర రహదారులు, హైకోర్టు జడ్జిలు, మంత్రులు, అధికారుల వసతి గృహాల నిర్మాణాలకు సంబందించిన పలు పనులను చేపట్టడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ ఈ పనులన్నింటినీ నిర్వహించేందుకు ఏమాత్రము శ్రద్ధ చూపకుండా వదిలేయడం జరిగిందన్నారు. పనులను ప్రారంభించిన పలు కాంట్రాక్టు ఏజన్సీలు నిర్వహించిన పనులకు కూడా బిల్లులను చెల్లించ కుండా పెద్ద ఎత్తున బకాయిలను పెట్టడం జరిగిందన్నారు. ఈ పాత టెండర్లకు సంబందించిన పలు సమస్యలను పరిష్కరించిన తదుపరే నూతన టెండర్లను పిలవాలనే ఉద్దేశ్యంతో పాత టెండర్లను క్లోజ్ చేసేందుకు విధి విధానాలను రూపొందించేందుకై చీఫ్ ఇంజనీర్లతో కూడిన సాంకేతిక కమిటీని జూలై 24 న ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు 23 పాయింట్లతో అక్టోబరు 29 న ఆ కమిటీ ఒక నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. నేటి సీఆర్డీఏ సమావేశంలో ఆ నివేదికపై పూర్తి స్థాయిలో చర్చించిన తదుపరి ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. కమిటీ సిఫార్సు చేసిన 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లను అన్నింటినీ క్లోజ్ చేసిన తదుపరి నూతన టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు. హైకోర్టు, అసెంబ్లీ మినహా మిగతా పనులకు డిశంబరు 31 లోపు మరియు హైకోర్టు, అసెంబ్లీ భవన నిర్మాణాలకు జనవరి లోపు నూతన టెండర్లను పిలవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు అన్నీ పూర్తి చేయడం జరుగుతుందని, ఐదేళ్లలో ప్రపంచంలోని ఐదు ఉత్తమ నగరాల్లో అమరావతి ఒకటిగా విరాజిల్లుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అమరావతి అభివృద్ధి పనులకు సంబందించి ప్రపంచ బ్యాంక్ రూ. 15 వేల కోట్లు ఇవ్వడానికి అంగీకారం తెలిపిందని, అయితే వరద నివారణా పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆ బ్యాంకు ప్రతినిధులు కోరడం జరిగిందన్నారు. అందుకు తగ్గట్టుగా అమరావతి రాజధాని 217 చ.కి. కోర్ క్యాపిటల్ పరిధిలోను మరియు బయట పలు చోట్ల రిజర్వాయర్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. క్యాపిటల్ సిటీ పరిధిలో కొండవీటి, పాలవాగు, గ్రావిటీ కెనాల్ రిజర్వాయర్లను మరియు క్యాపిటల్ సిటీకి బయట నీరుకొండ, కృష్ణాయపాలెం, శాఖమూరు మరియు ఉండవల్లి ప్రాంతాల్లో స్టోరేజ్ రిజర్వాయర్లను నెదర్లాండ్ డిజైన్ల ప్రకారం నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. అమరావతి చుట్టూ బైపాస్ రహదారులు నిర్మాణం జరుగుతున్నప్పటికీ గతంలో నిర్ణయించిన ప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు.

అర్జీలను వ్యక్తిగత శ్రద్ధ పెట్టి పరిష్కరించాలి: కలెక్టర్



నెల్లూరు, మనం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను వ్యక్తిగత శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఆదేశించారు .

సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న దృష్ట్యా అధికారులు ఆ దిశగా పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవిన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం చూపకుండానే ఆయా అర్జీలను మూసి వేయకూడదన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాని సందర్భాలలో ఆయా అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వివరించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీల పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి మానవీయ కోణంలో ఆలోచించి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించాలన్నారు.

కాగా సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్త%శీ% 339 అర్జీలు అందాయి. ఇందులో ఎక్కువగా రెవెన్యూకు సంబంధించి 127 అర్జీలు, మున్సిపల్ శాఖకు సంబంధించి 30 , పంచాయతీ రాజ్ కు సంబంధించి 51 , పోలీసు శాఖ కు సంబంధించి 6 అర్జీలు, సర్వే శాఖ 22 అర్జీలు, సెర్ప్ 19, పౌర సరఫరాల శాఖ 13 అర్జీలు వున్నాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బధిరులు, అంధులకు జిల్లా కలెక్టర్ చే మొబైల్ ఫోన్స్, లాప్ టాప్ ల పంపిణి.....జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బధిర, అంధ విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 3,95,000 రూపాయల విలువ కలిగిన 10 మొబైల్ ఫోన్లు, 7 లాప్ టాప్ లను విభిన్న ప్రతిభా వంతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అందజేశారు. బేటీ బచావో బేటీ పడావో టోల్ ఫ్రీ నంబర్ల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రకాల సేవలకు సంబంధించిన ఉచిత అత్యవసర హెల్ప్ లైన్ నంబర్ల వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ వాల్ పోస్టర్ ను జిల్లాలోని ప్రతి అంగన్వాడీ సెంటర్లలో విధిగా ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఉదయభాస్కర్ , జడ్పీ ఇంచార్జి సీఈవో మోహన్ రావు , జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి , డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజ కుమారి, డ్వామా పిడి గంగా భవాని, డిటిసి చందర్, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డి సి పి ఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చదువుల్లో సత్తా చాటండి ఉన్నత ఆశయాలతో ఎదగండి

ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి : ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కావలి, మనం న్యూస్: విద్యా బుద్ధులు నేర్పిన కళాశాల నేడు తనను సన్మానించడం సంతోషమని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి జవహర్ భారతి కళాశాలలో పూర్వ విద్యార్థి అయిన స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు శాలువాలు కప్పి సోమవారం ఘనంగా సన్మానించారు. కళాశాలలోనే శంకరన్ హాల్లో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుల్లో సత్తా చాటి ఉన్నత ఆశయాల వైపు విద్యార్థులు పయనించాలని ఎమ్మెల్యే కోరారు. జవహర్ భారతి కళాశాలలో తను చదువుకునేటప్పుడు ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులు, కష్టాలను విద్యార్థులకు వివరించారు. అప్పుడు కష్టాలు ఎదుర్కొని కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి వచ్చాను కాబట్టి ఈరోజు ఈ సన్మానం నాకు దక్కిందని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూలో ప్రక్షాళన పై కసరత్తు

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగంలో ప్రక్షాళన పై అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. నగర పాలక సంస్థ లో కీలకమైన రెవిన్యూ భాగంపై అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. నగర పాలక సంస్థలోని రెవెన్యూ విభాగంలో ముగ్గురు రెవెన్యూ అధికారులు, పదిమంది రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉన్నారు. ఈ విభాగంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లను ఇంకా పెంచేందుకు అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. రెవెన్యూ ఇన్స్పెక్టర్ పోస్టులకు ఇప్పటికే కొంతమంది ప్రజాప్రతినిధులు వద్ద కలిసినట్లు సమాచారం. నగర పాలక సంస్థలో కొత్తగా 6 మంది అడ్మిన్ లకు రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు గా ఇస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఉన్న రెవెన్యూ అధికారులలో ఒకరు, మరో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ను మార్చే అవకాశం ఉందని తెలిసింది. ఒక రెవిన్యూ అధికారి పోస్ట్ కోసం ముగ్గురు అధికారులు పోటీ పడుతున్నట్లు సమాచారం. నగర పాలక సంస్థలో ఎంతో కీలకమైన రెవెన్యూ విభాగం పై అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. దీంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ల సంఖ్య నగర పాలక సంస్థలో పెరిగే అవకాశం ఉందని సమాచారం.

ఫిర్యాదులు పునరావృతం కాకుండా పరిష్కారం: కమిషనర్

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని అదనపు కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు.

విభాగాల వారీగా రెవెన్యూ - 1, ఇంజనీరింగ్ - 13, అకౌంట్స్ - 6, అప్కాస్ - 1, టౌన్ ప్లానింగ్ - 9, పబ్లిక్ హెల్త్ - 6, హౌసింగ్ - 6, మొత్తం 42 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అదనపు కమిషనర్ నందన్, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్. ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ కృష్ణ కిషోర్, డిప్యూటీ సీటి ప్లానర్ పద్మజ, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరింటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

గణేష్ ఘాట్ కాశీ ఘాట్‌ను తలపించే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం.

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): ఈ నెల 15వ తేదీన సింహపురి కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమం జరుగుతుందనిరూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింహపురి కార్తీక దీపోత్సవ సమితి చేపట్టిన ఈ పవిత్ర కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యుడిగా అన్నిరకాలుగా అండగా ఉంటా అనిరూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. 15వ తేదీ సాయంత్రం 5 గంటలకు మహిళలతో శోభాయాత్ర, 6 గంటలకు 108 తెప్పలతో శివాకృతి కార్యక్రమం జరుగుతుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్తీక దీపోత్సవంలో నెల్లూరు జిల్లా ప్రజలందరూ పాల్గొనండి అని అన్నారు. హరహరమహాదేవ్ శంభోశంకర నినాదాలతో గణేష్ ఘాట్ మారుమోగుతుందనిరూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

ఎర్రోడు భూముల్లో 145 సెక్షన్ తొలగించాలని వినతి

రాపూరు, మనం న్యూస్: రాపూరు తహసీల్దార్ పి. ఎల్ నరసింహం కు ఎర్ర రోడ్డు కు చెందిన బడుగు బలహీన వర్గాలు ఐన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ లకు చెందిన సన్న కారు పేద ఎర్ర రోడ్డు రైతులు , రాపూరు మేజర్ పంచాయతీ కు చెందిన పేద సన్న కారు రైతులు రాపూరు మేజర్ పంచాయతీ లో ఎర్ర రోడ్డు లో గల 145 సెక్షన్ తొలగించాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం సమర్పించారు. గతంలో ఎర్ర రోడ్డు రైతులు తమ తమ పొలాలలో మినుము మొదలగు పంటలు పండించి ఉన్నారని, అయితే గత కాలం నుంచి అధికారులు ఎర్ర రోడ్డు రైతులకు చెందిన భూముల్లో 145 సెక్షన్ విధించారని రైతు లు తెలిపారు. రెవెన్యూ అధికారులు 145 సెక్షన్ తొలగించాలని ఆ భూములు గల రైతులు సాగు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని రాపూరు పంచాయతీ పరిధిలో గల ఎర్ర రోడ్డు రైతులు ఎల్ల టూరి రమణయ్య, కరీముల్లా,దేవర పాటి వెంకటయ్య ,నూరేనబి అర్జీ ఇవ్వడం జరిగింది.

నేడు కౌన్సిల్ సమావేశం

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 10.30 గంటలకు నగరపాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం సమావేశా మందిరం లో మేయర్ స్రవంతి జయవర్ధన్ అధ్యక్షతన జరుగుతుందని అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అధికారుల సొంత వాహనాలకు డ్రైవర్లచే వెట్టి చాకిరి

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నగర పాలక సంస్థలో కొందరు అధికారులు తీరు విమర్శలకు దారితీస్తుంది. నగర పాలక సంస్థలో హెల్త్ ఆఫీసర్ కు ఎలక్ట్రికల్ వాహనము అధికారులు కేటాయించినప్పటికీ అందుకు విరుద్ధంగా ప్రైవేట్ వాహనాన్ని హెల్త్ ఆఫీసర్ వాడడం గమనార్హం. ఆఅధికారి ప్రైవేట్ వాహనాన్ని ఉపయోగిస్తూ నిబంధనకు విరుద్ధంగా ఆప్కాస్ డ్రైవర్ చేత పనులు చేయించుకోవడం విశేషం. నగర పాలక సంస్థలో కార్ వాషింగ్ కేంద్రంగా మార్చి వేయడం జరిగింది. బయట 300 నుంచి 350 రూపాయలు వరకు కారు వాషింగ్ కు చెల్లించవలసి ఉండగా అధికారులు ఇక్కడే ఆప్కాస్ డ్రైవర్ల చేత కార్ వాషింగ్ చేయించడం విశేషం. సోమవారం నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ కారు డ్రైవర్ ఆ అధికారి వాహనాన్ని నగరపాలక సంస్థ ప్రాంగణంలోనే కారు వాషింగ్ చేయడం గమనార్హం. ఇక్కడ ఎవరు పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ వాహనాలు వినియోగిస్తున్న అధికారులు సొంత డ్రైవర్లను ఏర్పాటు చేసుకోకుండా నగరపాలక సంస్థలోని ఆప్కాస్ డ్రైవర్లనే వినియోగిస్తూ వారిని శ్రమదోపిడి గురి చేస్తున్నారని ఆరోపణలు వినస్తున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు వీటిపై దృష్టి